కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల
సోమవారం 25, సెప్టెంబర్ 2023 16 పేజీలు

## ఘనంగా కుంకుమ పూజలు



2లో...

# నింగినంటిన కందిపప్పు ధర

2లో..



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** ఒకవైపు కూరగాయల ధరలు, మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు నింగినంటడంతో సామాన్య ప్రజలపై మోయలేని భారం పడుతుంది. రెండుమూడు నెలలకోసారి ధరలు పెరగడంతో ప్రజలకు పాలుపోని పరిస్థితి నెలకొంది. పప్పుదినుసుల ధరలు ఆకస్మాత్తుగా కొండెక్కడంతో జనం పప్పు ధాన్యాలకు దూరమవుతున్నారు. పప్పుధరలు గత కొంత కాలంగా పెరుగుతన్నాయే తప్ప తగ్గడం లేదు. నేటి సమాజంలో సామాన్యుల జీవనం ఇబ్బందిగా మారిన తరుణంలో ధరల పెరుగుదలను నియంత్రించడంలో పాలకులు విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పెరుగుతున్న ధరలను నియంత్రించాలని ఒకవైపు వామపక్ష నాయకులు మరోవైపు ప్రజా సంఘాలు ఆందోళనలు చేపట్టినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. పెంచిన పెట్రోల్, డీజీవ్ , గ్యాస్ ధరలను నామమాత్రంగా తగ్గించి చేతులు దులుపుకున్నారు.

- ధరల నియంత్రణలో పాలకులు విఫలం
- తక్కువ విస్తీర్ణంలో కంది సాగు
- పెరిగిన డిమాండ్



2లో..

# ఉలిక్కి పడ్డ పాలకుర్తి

### చర్చనీయాంశంగా మారిన మావోయిస్టు సానుభూతి పరుల అరెస్ట్

**పాలకుర్తి, ప్రభాతవార్త:** పాలకుర్తి మండలం ఆదివారం ఒక్కసారిగా ఉలిక్కి పడింది. గత కొద్ది సంవత్సరాల నుంచి మావోయిస్టు కార్యక్రమాలు చడి చప్పుడు లేకుండా పోయిన ఇలాంటి పరిస్థితుల్లో మండలానికి చెందిన పలువురు యువకులు మావోయిస్టు యూజి క్యాడర్ ఏర్పాటు పనుల్లో పాల్పంచుకుంటూ పోలీసులకు చిక్కడం చర్చనీయాంశంగా మారింది. గత కొన్ని సంవత్సరాల నుంచి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని రామగుండం మండలం మావోయిస్టు కార్యకలాపాలకు పెట్టింది పేరు. మావోయిస్టు కార్యక్రమాలకు కేంద్రం బిందువుగా తాజాగా ఏర్పడ్డ పాలకుర్తి మండలంలోని కొన్ని గ్రామాలు పురుడు పోసుకున్నాయి.

# పేద ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

- అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు - రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



2లో...

## ఓట్ల కోసం గణేష్ ఉత్సవాల పేరుతో దొంగ చాటుగా తాయిలాలిస్తారా?

- ప్రజాస్వామ్యాన్ని భ్రష్టు పటిస్తున్న కేసీఆర్
- పదేళ్లలో ఒక్కగ్రూప్ I పోస్టును కూడా భర్తీ చేయని రాష్ట్ర ప్రభుత్వం
- పాలమూరులో జరిగే ప్రధాని బహిరంగ సభకు భారీగా తరలిరండి
- రాష్ట్ర ప్రజలకు బండి సంజయ్ కుమార్ పిలుపు
- గణేష్ మండపాలను సందర్శించిన బండి సంజయ్

**కరీంనగర్ ప్రభాతవార్త:** ఓట్ల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతకైనా దిగజారతారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్ మండిపడ్డారు. ఉప ఎన్నికల్లో ఎక్కో ఓటుకు రూ.10వేల దాకా పంచి ప్రజాస్వామ్యాన్ని మంటగలిపిన కేసీఆర్, ఎన్నికలు దగ్గరపడుతున్నాయని తెలిసి ఓటరకు గాలం వేసేందుకు ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలోని గణేష్ మండపాలకు దొంగ చాటుగా కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ తాయిలాలు పంచుతున్నారని ధ్వజమెత్తారు.



2లో

# పేద ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం





మొదటి పేజి తురువాయి..

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పేద ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. జగిత్యాల పట్టణ బిఎల్ఎన్ గార్డెన్స్‌లో సారంగాపూర్,బీర్పూర్ మండలాలకు చెందిన 666 మంది గృహలక్ష్మి లబ్దిదారులకు ప్రొసిడింగ్స్ పత్రాలు,14 మందికి 14 లక్షల రూపాయల విలువగల కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్, జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్, మాజీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజేశంగౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్‌గౌడ్.ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ రైతును రాజుని చేసే కార్యక్రమాలు చేపట్టే బిఆర్ఎస్ పక్షాన ఉందామా... కరెంటు, నీళ్లు లేక ఇబ్బందులకు గురిచేసే కాంగ్రెస్ పక్షాన ఉందామా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో విద్య,వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ సిఎం కెసిఆర్ పెడుతున్నారని,సంక్షేమ పథకాలు పొందుతున్న ప్రతి మహిళ బిఆర్ఎస్ పక్షాన మద్దతుగా ఉండాలన్నారు.మళ్ళీ ప్రభుత్వం వస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.60 సంవత్సరాలు అధికారంలో ఉండి ఇంకా ఇల్లు,భూమి లేకుండా ప్రజలు ఉన్నారంటే దానికి ప్రధాన కారణం ఎవరు ప్రజలు గ్రహించాలన్నారు.పల్లెలు,పట్టణాలలో ప్రజలు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు.కెసిఆర్ అభివృద్ధి చేయనీ గ్రామం,సంక్షేమ పలాలు అందని ఇల్లు లేదని అన్నారు. ప్రతిపక్షనాయకులు గతంలో ఎం చేశారు.అధికారంలో ఉన్న రాష్ట్రంలో ఎం అభివృద్ధి చేశారో ప్రజలు చెప్పాలన్నారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారం ఓట్ల కోసమేనన్నారు. ఆడబిడ్డలకు అండగా ఉన్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు పెట్టిన ఖర్చు లెక్కలతో ఉన్నాయన్నారు. రైతుకు, మహిళలకు, యువకులు అందరి పక్షాన కెసిఆర్ ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి జిల్లా మెంబర్ రాంచందర్‌రావు, ఎంపిపి జమున, జెడ్పిటిసి మనోహర్‌రెడ్డి, ప్యాక్స్ చైర్మన్‌లు మల్లారెడ్డి, నరసింహరెడ్డి, సర్పంచులు ఫోరం రాజేంధర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, వైస్ ఎంపిపి సురేంధర్, జిల్లా, మండల రైతు బంధు కన్వీనర్‌లు కొలుముల రమణ, రాజేశం, కోల శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి ముక్క శంకర్, ఎంపిటిసిల ఫోరం సుధాకర్‌రావు, ఎంపిడివోలు, అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు, ఉపసర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉలిక్కి పడ్డ పాలకుర్తి

మొదటి పేజి తురువాయి..

రాణాపూర్, రామారావుపల్లె, కొత్తపల్లె, కుక్కలగుడూర్, జయ్యారం వంటి గ్రామాలు మావోయిస్టు కార్యక్రమాలకు కేంద్ర బిందువుగా మారాయి. అనేక మంది మావోయిస్టు పార్టీకి చెందిన అగ్ర నాయకులు ఈ గ్రామాల నుంచి సారథ్యం వహించారు. కొంత మంది అమరులయ్యారు. ఇటీవల కాలంలో మావోయిస్టు పార్టీ కదలికలు రాష్ట్ర వ్యాప్తంగా కొంత వెనుకబడటంతో పాలకుర్తి మండలంలో కూడా ఆ ప్రభావం కనపడుతుంది. చాలా సంవత్సరాలుగా మావోయిస్టు కార్యక్రమాలు పాలకుర్తి మండలంలో లేవు. అలాంటి ఈ తరుణంలో మండలానికి చెందిన పలువురు యువకులు మావోయిస్టు కార్యక్రమాలకు సహకరిస్తూ, తెరపైకి రావడంతో పాలకుర్తి మండలం ఒక్కసారిగా ఉలిక్కి పడింది. గతంలో మావోయిస్టు పార్టీలో పని చేసి, లొంగిపోయిన దుర్శెట్టి సాయిలు వ్యక్తి మరో నలుగురితో కలిసి మళ్లీ మావోయిస్టు పార్టీలో చేరేందుకు చేసిన యత్నాన్ని పోలీసులు తిప్పికొట్టారు. భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్ల కరుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం రాణాపూర్‌కు చెందిన దుర్శెట్టి సాయిలు, కొత్తపల్లికి చెందిన మేర్గు స్వామి, రామారావు పల్లెకు చెందిన నిమ్మల రాజుల శంకర్, బామ్లానాయక్ తండాకు చెందిన మూడు శివ కుమార్ ఈ నెల 20న ఛత్తీస్ఘఢ్ రాష్ట్రంలోని బీమారం గ్రామానికి వెళ్లి జెఎంఎండబ్ల్యూపి డివిజన్ ఏటూర్ నాగారం, మహదేవ్‌పూర్ ఏరియా కమిటీ సంయుక్త కార్యదర్శి వేగోలపు మల్లయ్య ఆదేశాల మేరకు దామోదర్ అలియాస్ బడే చొక్కారావును కలిశారు. పార్టీలో మళ్లీ పని చేస్తామని పేర్కొనడం జరిగింది. అక్కడి నుంచి మావోయిస్టుల సాహిత్యాన్ని, కరపత్రాలను, మూడు జిలిటెన్ స్టిక్స్, మూడు డిటోనేటర్‌లను తీసుకొని తిరుగు ప్రయాణంలో భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం యామన్‌పల్లి వద్ద పోలీసులకు చిక్కారు. పోలీసులు వీరిని అరెస్ట్ చేయడం జరిగింది. గత కొంత కాలంగా ప్రశాంతంగా ఉన్న పాలకుర్తి మండలంలో ఒక్కసారిగా మావోయిస్టుల సానుభూతి పరుల పేరుతో పలువురు యువకులు పోలీసులకు చిక్కడం అన్ని గ్రామాల్లో చర్చనీయాంశంగా మారింది. నాయకులకు ఇది సంకటంగా మారింది.

# క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగులకు అభినందనలు

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి**

**కరీంనగర్ ప్రభాతవార్త:** క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో పాల్గొని శ్రమదానం చేసిన జిల్లా అధికారులు, ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి అభినందనలు తెలిపారు. ఆదివారం కలెక్టరేట్ సముదాయంలో నిర్వహించిన క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని శ్రమదానం చేశారు. ఉద్యోగులు శ్రమదానం చేసి కలెక్టరేట్ ప్రాంగణంలోని పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కలెక్టరేట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రమదానం చేసిన జిల్లా అధికారులు, రెవెన్యూ, మున్సిపల్, కలెక్టరేట్ సిబ్బంది ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, ఇంచార్జ్ డీఆర్ఓ పవన్‌కుమార్, ఆర్డిఓ కే.మహేశ్వర్, ఏవో సుధాకర్, జిల్లా అధికారులు శ్రీధర్, బి.రవీందర్,



గంగారం, నేతినియల్, సురేష్, సిహెచ్.కొండయ్య, ఎంఏ.కలీం, రెవెన్యూ, మున్సిపల్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా
# కుంకుమ పూజలు

మొదటి పేజి తురువాయి..

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని రెడ్డి జన సంక్షేమ సంఘం వినాయక మండపంలో వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆదివారం మాతలచే కుంకుమ పూజలు నిర్వహించారు. అంతకుముందు గణనాథుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తి శ్రద్దలతో కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం మాతలు అధిక



# నింగినంటిన కందిపప్పు ధర

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం కందిపప్పుతో పాటు వేరుశనగ, శనగ పప్పు, ఎర్రపప్పు, మినపప్పు ధరలు పెరిగాయి. కందిపప్పు ఒక్కసారిగా పెరగడంతో ప్రజలపై ఆర్థిక భారం పడుతుంది. గత జూన్‌జులై మాసాల్లో రూ.150 నుంచి 160 వున్న కెజి కంది పప్పు ధర ప్రస్తుతం రూ.180 నుండి 200కు పెరిగింది. పలుచోట్ల కేజి కందిపప్పు రూ.180 ధర పలుకుతుండగా మరికొన్ని చోట్ల రూ.200 వరకు అమ్ముతున్నారు. దీంతో ప్రజలు పప్పు ధాన్యాలు కొనుగోలు చేసుకొని తినే పరిస్థితి లేకుండా పోతుంది. ఇప్పటికే నిత్యావసర వస్తువులైన పంచదార, పామాయిల్, అల్లం, శనగపిండి, చింతపండు తదితర నిత్యావసర వస్తువుల ధరలు మండుతున్న నేపథ్యంలో పప్పుల ధరలు కూడా పెరగడంతో కొనుగోలు చేసేందుకు జనం ఆందోళన చెందుతున్నారు. పప్పు దినుసుల సాగు విస్తీర్ణం తగ్గడమే ఇందుకు కారణమంటున్నారు. సాగు విస్తీర్ణం తగ్గడంతో దిగుబడి తగ్గింది. డిమాండ్ పెరగడంతో ధరలు నింగినంటాయి. అంతేకాకుండా వాతావరణ పరిస్థితులు కూడా అనుకూలించకపోవడంతో తక్కువ ఎకరాల్లో పప్పు దినుసలను సాగు చేసినట్లు పలువురు పేర్కొంటున్నారు. దీంతో దిగుబడి తగ్గి డిమాండ్ పెరిగింది. ఈ క్రమంలోనే కందిపప్పు ధర కూడా పెరగడంతో జనానికి పాలుపోని పరిస్థితి ఏర్పడింది. పెరిగిన ధరలను నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శిస్తున్నారు. నిత్యం ప్రజాసమస్యల పక్షాన నిలబడి పోరాడుతున్న వామపక్షాల నాయకులు సైతం పెంచిన పప్పుదినుసుల ధరలను తగ్గించాలంటున్నారు. రోజురోజుకు సామాన్య ప్రజలపై భారం పడితే జీవనం సాగేదెలా అని అంటున్నారు. రోజువారి కూలీకి వెళ్లి పదోపరకో సంపాదించుకునే పేదలకు పెంచిన ధరలు ఏ మాత్రం అందుబాటులో లేకపోవడంతో పస్తులు ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం రెండు నెలల వ్యవధిలోనే రూ.30 కి పైగా కెజి కందిపప్పుధర పెరగడంతో పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. రిటైల్ మార్కెట్‌లో మరింత ధర తెచ్చి అమ్ముతున్నారు. దీంతో పాటు పెసరపప్పు కెజి 100 ఉండగా రూ.120 కి పెంచారు. అదే విధంగా మినపప్పు, శనగపప్పు, ఎర్రపప్పు ధరలను కూడా రూ.20 నుంచి 30 వరకు పెంచడంతో భారం పడుతుంది. నీటి వనరులు లేకపోవడంతో ప్రతి ఏటా పప్పు దినుసుల పంటల సాగు తగ్గుతుంది. ప్రతికూల పరిస్థితులే ఇందుకు కారణమంటున్నారు. సమాజంలో రోజురోజుకు శాఖాహారుల సంఖ్య పెరుగుతుంది. ఈ క్రమంలో పప్పుధాన్యాల ధరలు పెరగడం వారిని తీవ్ర అసంతృప్తికి గురిచేస్తుంది. ఇదిలా ఉండగా సన్న బియ్యం ధరలు కూడా రెక్కలొచ్చాయి. గత సంవత్సరం క్వింటా రూ.5000 ధర పలుకగా ప్రస్తుతం 6000 కు చేరడంతో కొరత ఏర్పడుతుంది. సన్నబియ్యం సాగు విస్తీర్ణం తగ్గిన ఫలితంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని పలువురు పేర్కొంటున్నారు. రిటైల్ మార్కెట్‌లో కెజి సన్నబియ్యం రూ.50 నుంచి 60 ధర పలుకుతుంది. అయినప్పటికీ తప్పని పరిస్థితుల్లో ప్రజలు కొనుగోలు చేసుకోవాల్సి వస్తుంది. కొన్ని సందర్భాల్లో సన్నబియ్యం సైతం రిటైల్ మార్కెట్‌లో దొరకడం లేదు. దీంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వాలు గత కొంతకాలంగా వసతి గృహాలకు రెసిడెన్షియల్ హాస్టళ్ళకు కస్తూరిబా గాంధీ విద్యాలయాలకు మధ్యాహ్న భోజన పథకం అమలుకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నారు. దీంతో డిమాండ్ పెరిగింది. సన్న బియ్యం సాగు విస్తీర్ణం తగ్గి డిమాండ్ పెరగడంతో కొరత ఏర్పడింది. భవిష్యత్‌లో పప్పు దినుసుల ధరలతో పాటు సన్నబియ్యం ధరలు కూడా పెరిగే అవకాశం లేకపోలేదు. ఈ ఏడాది వాతవావరణ పరిస్థితులు అనుకూలించక ఆశించిన వర్షాలు కురవక వరిపైర్లు దెబ్బతింటున్నాయి. ఈ క్రమంలో పంట దిగుబడి తగ్గనుంది. సన్నబియ్యం కొరత కూడా ఏర్పడే అవకాశాలు లేకపోలేదు. పాలకులు స్పందించి పెరిగిన ధరలను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని సామాన్య ప్రజలపై భారం పడకుండా చూడాలని పలువురు నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## ఓట్ల కోసం గణేష్ ఉత్సవాల పేరుతో
# దొంగ చాటుగా తాయిలాలిస్తారా?

మొదటి పేజి తురువాయి..

స్కాంలు, స్కీంలు తప్ప కేసీఆర్ పాలనలో సాధించేదేమిటని ప్రశ్నించారు. పదేళ్లుగా ఒక్క గ్రూప్ పోస్టును కూడా భర్తీ చేయని కేసీఆర్ పాలనా పుణ్యమా? అని రెండుసార్లు గ్రూప్ పరీక్ష రద్దు చేసి లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకున్నారని దుయ్యబట్టారు. ఆదివారం కరీంనగర్ నియోజకవర్గంలోని పలు కాలనీలు, బస్తీల్లో ఉదయం నుండి సాయంత్రం పొద్దుపోయే వరకు పర్యటించినన బండి సంజయ్ బీజేపీ నాయకులతో కలిసి ఆయా బస్తీల్లోని గణేష్ మండపాలను సందర్శించి గణనాథులను దర్శించుకున్నారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో ముచ్చటించారు. యువతతో కలిసి సరదాగా గడిపారు. ప్రజలను కలుసుకుని వారి సమస్యలు విని వాటి పరిష్కారానికి కృషి చేశారు. అనంతరం బండి సంజయ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రూప్ 1 పరీక్షల రద్దు చేయాలని ఆదేశిస్తూ హైకోర్టు చెంప చెళ్లుమన్పించినా తప్పులను సరిదిద్దుకోకుండా లీకేజీలు, ప్యాకేజీలతో అవినీతి కంపులో కూరుకుపోయిన టీఎస్పీఎస్సీ బోర్డును రద్దు చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాలకు అన్యాయం చేస్తున్న కేసీఆర్ ఒక్క క్షణం కూడా అధికారంలోకి ఉండటానికి అర్హుడు కారు అని, అందుకే కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు బీజేపీ చేస్తున్న పోరాటంలో భాగస్వాములు కావాలని తెలంగాణ ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నాని అన్నారు. అలాగే తెలంగాణ అనేక అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వచ్చే నెల 1న రాష్ట్రానికి వస్తున్నారని, ఆరోజు మహబూబ్‌నగర్‌లో జరగబోయే విజయ సంకల్ప

# జమ్మికుంటలో విషాదం.. నింగికెగిసిన నితిన్

**- ప్రముఖుల నివాళులు..**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**



కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి అయిత యుగేందర్ చిన్న కుమారుడు అయిత నితిన్ (31) రంగారెడ్డి జిల్లా చేవేళ్ల సమీపంలో ఆదివారం ఉదయం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీనితో జమ్మికుంటలో విషాదఛాయలు నెలకొన్నాయి. ఈ సంఘటన పూర్తి వివరాల్లోకి వెళ్తే జమ్మికుంట పట్టణానికి చెందిన అయిత యుగేందర్ అయన భార్య అయిత అనురాధ, పెద్ద కుమారుడు అయిత శరణ్, కోడలు సంఘవి, చిన్న కుమారుడు నితిన్‌లు ఒకే కారులో జమ్మికుంట నుండి బయలుదేరి చేవేళ్లలో జరుగనున్న ఒక శుభకార్యానికి బయలుదేరి వెళ్లారు. మరో 4-5 నిమిషాలలో గమ్య స్థానాన్ని చేరుకునేలోపే మృత్యువు కారు అదుపుతప్పి పల్టీలు కొట్టడంతో కారులో ఉన్న నితిన్ ఒక్కసారిగా ఎగిరిపడి అక్కడ ఉన్న విద్యుత్ స్తంభానికి ఢీ కొనగా అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. కారులో ఉన్న పెద్ద కుమారుడు, కొడలుకు గాయాలు కాగా, తండ్రి, తల్లికి స్వల్ప గాయాలు అయినాయి. వారిని వెంటనే అక్కడ ఉన్న సమీపాన ఉన్న ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు. అక్కడ దారిన పోయే వారు స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించడం, చరవాణి ద్వారా సమాచారం చేరడంతో ఆ ప్రాంతంలో పనిచేస్తున్న ఏసిపి పింగిలి ప్రశాంత్‌రెడ్డికి జమ్మికుంట వ్యాపారులు సమాచారం అందించారు. అక్కడి పోలీసులు, ఇతరులు వారికి సహాయక కార్యక్రమాలు చేపట్టారు. ఎంబిఎ పూర్తి చేసిన నితిన్ సౌమ్యుడిగా అన్ని వర్గాల పిల్లలతో కలిమిడిగా



ఉండేవడని, ఆయన మిత్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. శుభకార్యానికి వెళ్లిన నితిన్ ఒక్కసారిగా నింగికి ఎగిసిపోవడంతో వారి కుటుంబం శోకసముద్రంలో మునిగిపోగా, జమ్మికుంటలో విషాదఛాయలు అలుముకున్నాయి.

**ప్రముఖుల నివాళులు..**

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ప్రముఖ వ్యాపారి అయిత యుగేందర్ చిన్న కుమారుడు నితిన్ మృతి చెందడం పట్ల స్థానిక బిజెపి శాసనసభ్యులు ఈటల రాజేందర్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చందా రాజు, ప్రముఖ వ్యాపారులు బచ్చు భాస్కర్, ముక్క శివకుమార్, జి రాజమౌళిలు వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపతెలిపారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే ఈటల

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన లకోట రాజవీరు, ఘన్ముకుల గ్రామానికి చెందిన సరోజన ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆదివారం ఆ గ్రామాలకు చేరుకుని మృతికి గల కారణాలను తెలుసుకుని ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఇదిలా ఉండగా వీణవంక మండల కేంద్రానికి చెందిన స్వర్గీయ రంజిత్ కుమారుని పూర్తి విద్యాభ్యాసం ఖర్చు భరిస్తానని ఎమ్మెల్యే ఈటల హామీ ఇచ్చారు.

**- అన్నదానంలో పాల్గొన్న ఎమ్మెల్యే**

వీణవంక మండలం కనపర్తి గ్రామంలో గణపతి ఉత్సవ కమిటి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఎన్నికల కమిటి చైర్మన్, ఎమ్మెల్యే పాల్గొని అన్నదానం చేశారు. బిజెపి జిల్లా కార్యదర్శి రఘు, అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, జిల్లా నేత పెద్ది మల్లారెడ్డి, మండల బిజెపి నేతలు మోటం



వెంకటేష్, ఉడుత కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పి కెనాల్‌లో గుర్తు తెలియని మృతదేహం

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :**



మండలంలోని వెల్లుల్ల ఎస్సారెస్పి కెనాల్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కొట్టుకపోతుండగా...అట్టి మృత దేహాన్ని అదివారం ఒడ్డుకు చేర్చారు. వెల్లుల్ల గ్రామసర్పంచ్ గూడూరు రజిని తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ సదానందం, రమేష్‌లు గజ ఈతగాళ్ళను పిలిపించి కాలువ నుండి మృతదేహాన్ని బయటకు తీయడం జరిగింది. ఇట్టి మృతదేహం మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి పంచానామా నిమిత్తం తరలించగా...మృతుడు నిజామాబాద్ జిల్లా మామిడిపల్లి గ్రామానికి చెందిన రణధీర్‌రెడ్డిగా గుర్తించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్యామ్‌రాజ్ తెలిపారు.

## ఎస్సారెస్పి కెనాల్‌లో గుర్తు తెలియని మృతదేహం

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :**

మండలంలోని వెల్లుల్ల ఎస్సారెస్పి కెనాల్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కొట్టుకపోతుండగా...అట్టి మృత దేహాన్ని అదివారం ఒడ్డుకు చేర్చారు. వెల్లుల్ల గ్రామసర్పంచ్ గూడూరు రజిని తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ సదానందం, రమేష్‌లు గజ ఈతగాళ్ళను పిలిపించి కాలువ నుండి మృతదేహాన్ని బయటకు తీయడం జరిగింది. ఇట్టి మృతదేహం మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి పంచానామా నిమిత్తం తరలించగా...మృతుడు నిజామాబాద్ జిల్లా మామిడిపల్లి గ్రామానికి చెందిన రణధీర్‌రెడ్డిగా గుర్తించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్యామ్‌రాజ్ తెలిపారు.

## ఎరువుల అధిక ధరలకు అమ్ముతున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :**

జిల్లాలో ఎరువులకు కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు అమ్ముతున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీఐ జిల్లా కమిటి సభ్యులు దినకర్ మాట్లాడారు. జిల్లాలో పత్తికి ఇతరత్రా పంటలకు కావలసిన ఎరువులను రైతులు కొనుగోలు కోసం జిల్లాలో వ్యాపారస్తుల దగ్గరికి వెళ్తే జిల్లాలో వ్యాపారస్థులు ఎరువులను కృత్రిమ కొరత సృష్టించి రైతులకు అధిక ధరలకు అమ్మి రైతులను ఆర్థికంగా దోపిడి చేస్తున్నారని ఆరోపించారు.

## ఆపద సమయంలో అండగా ఉంటా

**కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :**

సిర్పూర్ నియోజకవర్గ ప్రజలకు ఆపద సమయంలో అండగా ఉంటానని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప భరోసా కల్పించారు. ఆదివారం పెంచికల పేట్ మండలంలోని ఎల్లూర్ గ్రామానికి చెందిన రౌతు పెంటయ్య గుండె జబ్బుతో బాధపడుతూ హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రికి వెళ్లి డాక్టర్లను సంప్రదించగా బెడ్స్ ఖాళీగా లేవని చెప్పడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే కోనప్ప స్వయంగా ఆసుపత్రికి వెళ్లి డాక్టర్‌తో మాట్లాడి బెడ్ ఇప్పించారు.

# నేరాలు-దారుణాలు

## లారీని ఢీ కొట్టిన ఆర్టీసి బస్సు

**శంకరపట్నం, ప్రభాత వార్త:**



శంకరపట్నం మండలంలోని తాడికల్ శివారులోని జాతీయ రహదారిపై ఆదివారం ఉదయం టిఎస్ ఆర్టీసి బస్సు లారీ ఢీకొన్న ప్రమాదంలో బస్సులో ఉన్న ప్రయాణికులకు గాయాలయ్యాయి. గ్రామస్తులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం... వరంగల్ డిపోకు చెందిన టిఎస్ఆర్టీసి బస్సు నిజామాబాద్ కు వెళ్తుండగా 46 మంది ప్రయాణికులు ఉన్నారని, తాడికల్ గ్రామ శివారులో జాతీయ రహదారి పైన మూల మలుపు వద్ద టిఎస్ఆర్టీసి బస్సు ఎదురుగా కరీంనగర్ వైపు నుండి వచ్చిన లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంతో బస్సు డ్రైవర్ కు మరో ముగ్గురి ప్రయాణికులు తీవ్ర గాయాలు కాగా 16 మంది ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. వారిని 108 వాహనం ద్వారా చికిత్స నిమిత్తం కరీంనగర్ కు తరలించారు. ఘటన సమాచారాన్ని తెలుసుకున్న కేశవపట్నం ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.

## పార్వతి తనయుడికి ప్రత్యేక పూజలు

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :**



పార్వతి తనయుడు వినాయకుడికి భక్తులు నిత్యం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవంలో భాగంగా ఏడవ రోజు అయిన ఆదివారం పట్టణంలోని పలు గణేష్ మండలి వద్ద భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలు, సామూహిక వ్రతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొన్ని గణేష్ మండలి నిర్వాహకులు గణేశుని నిమజ్జనం చేశారు. పొట్టి శ్రీరాములు చౌక్‌లో ఏర్పాటు చేసిన గణేష్ మండలితో పాటు టీఆర్ నగర్, కేశనాథ్ ఆలయం వద్ద భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విధంగా పట్టణంలోని సాయిని వాడలో ఏర్పాటుచేసిన శివసాయి గణేష్ మండలి వద్ద లంబోదరని వివిధ కూరగాయలు, పువ్వులతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


GAYATRI BANK गायत्रि बैंक గాయత్రి బ్యాంక్

THE GAYATRI CO-OPERATIVE URBAN BANK LTD.

(Regd. No. MSCS/CR/1290/2019, RBI License No. UBD: Hyd.AP/26P/24-05-2000) Multi State Co-Operative Bank

# 7-1-72,73,74, Gayatri Towers, Near Tahasil Chowrasta, Jagtial-505 327 (Dist.) Telangana State.

AUDITED FINANCIAL STATEMENT OF BALANCE SHEET FOR THE YEAR 2022-23. FORM - 'A' — Amount in Rupees

| LIABILITIES | Schedule No. | AS ON 31-03-2023 | AS ON 31-03-2022 |
|---|---|---|---|
| Paid up share Capital | 1 | 58,34,39,317.00 | 53,48,16,557.00 |
| Reserves & Surplus | 2 | 53,32,03,156.84 | 47,06,10,781.65 |
| Deposits | 3 | 1321,65,49,072.41 | 1160,92,15,937.54 |
| Borrowings | 4 | 0.00 | 0.00 |
| Other Liabilities & Provisions | 5 | 62,82,04,502.18 | 55,23,41,720.01 |
| TOTAL LIABILITIES | | 1496,13,96,048.43 | 1316,69,84,996.20 |

| ASSETS | Schedule No. | AS ON 31-03-2023 | AS ON 31-03-2022 |
|---|---|---|---|
| Cash Balance | 6 | 52,85,88,666.00 | 52,74,49,016.00 |
| Balances with Banks & Call Money | 7 | 71,11,48,759.89 | 40,29,83,214.52 |
| Investments | 8 | 363,02,52,056.00 | 366,52,92,869.00 |
| Loans & Advances | 9 | 947,44,31,833.71 | 796,83,66,792.93 |
| Fixed Assets | 10 | 26,34,13,522.21 | 25,45,73,554.20 |
| Other Assets | 11 | 3,53,61,210.62 | 34,83,19,549.55 |
| TOTAL ASSETS | | 1496,13,96,048.43 | 1316,69,84,996.20 |
| Off-Balance Sheet Items | 12 | 16,32,97,525.33 | 13,45,20,220.65 |
| Significant Accounting Policies and Notes Accounts forming part of Financial Statements | 18 &19 | | |

PROFIT & LOSS ACCOUNT FOR THE YEAR 2022-23. FORM - 'B' — Amount in Rupees

| INCOME | Schedule No. | 2022-23 | 2021-22 |
|---|---|---|---|
| Interest Earned | 13 | 116,03,87,116.44 | 101,94,55,012.46 |
| Other Income | 14 | 14,74,58,155.90 | 18,08,82,898.54 |
| TOTAL | | 130,78,45,272.34 | 120,03,37,911.00 |

| EXPENDITURE | Schedule No. | 2022-23 | 2021-22 |
|---|---|---|---|
| Interest expended | 15 | 69,97,34,849.50 | 62,03,38,324.00 |
| Operating expenses | 16 | 37,10,83,281.65 | 31,51,76,088.13 |
| Provisions and contingencies | 17 | 4,61,30,000.00 | 8,25,80,000.00 |
| TOTAL | | 111,69,48,131.15 | 101,80,94,412.13 |
| Profit Before Tax | | 19,08,97,141.19 | 18,22,43,498.87 |
| Provision for taxation/ Tax Liability | | 6,65,71,409.00 | 6,33,50,000.00 |
| Net Profit For The year (After tax) | | 12,43,25,732.19 | 11,88,93,498.87 |
| Add Profit balance brought forward from previous year | | - | - |
| Balance of Profit carried forward to Balance Sheet for appropriation | | 12,43,25,732.19 | 11,88,93,498.87 |

Sd/- Chief Executive Officer, The Gayatri Co-Op Urban Bank Ltd.,
Sd/- Director, The Gayatri Co-Op Urban Bank Ltd.,
Sd/- Director, The Gayatri Co-Op Urban Bank Ltd.

Sd/- Chairman, The Gayatri Co-Op Urban Bank Ltd.,
Sd/- D.Siva Nageswara Rao & Co., Chartered Accountants

# కొనసాగుతున్న అంగన్‌వాడీల నిరసన

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



అంగన్‌వాడీ న్యాయబద్ధమైన డిమాండ్ల సాధన కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్ ్స జాయింట్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా అంగన్‌వాడీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు సాయిఈశ్వరి మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులు, హెల్పర్లను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలన్నారు. పెన్షన్‌లు, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. సుప్రీంకోర్టు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలని, రిటైర్‌ఎంట్ బెనిఫిట్స్ టీచర్లకు పది లక్షలు, హెల్పర్స్‌కు రూ. 5లక్షలు చెల్లించాలన్నారు. ప్రమాదబీమా సౌకర్యంతో పాటూ అంగన్‌వాడీ సెంటర్ల మౌళిక సదుపాయాలు మెరుగు పరుచాలన్నారు. అంగన్‌వాడీలు హిమగిరి, భాగ్య, సునీత, వనిత, రాజమణి, విజయ పాల్గొన్నారు.

## విద్యార్థికి ఆర్థిక సహాయం

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని తా ండ్రియాల గ్రామానికి సాదుల రంజిత్ అనే విద్యార్థికి మన్నూరి రాజన్న అనే వ్యక్తి రూ. 10వేల ఆర్థికసాయం చేశారు. విద్యార్థి రంజిత్ పూరి గుడిసెలో పుట్టి పేదరికాన్ని ఎదుర్కొంటూ పట్టుదలతో తాండ్రియాల హైస్కూల్‌లో పదవ తరగతిలో 10/10మార్కులు సాధించాడు. ఇంటర్‌లో 938మార్కులు సాధించి ముందుకు సాగుతున్నాడు. ఈ క్రమంలో తల్లి కూలీ డబ్బులు సరిపోకపోవడంతో చదువుకు ఆటంకం ఏర్పడింది. కాగా రంజిత్ ఇటీవల గురునానక్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఫ్రీ సీట్ సాధించాడు. ఆయన ఖర్చుల నిమిత్తం రాజన్న రూ. 10వేలు అందజేశారు.

## విద్యార్థుల విహారయాత్ర

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కోరుట్ల ప్రెస్‌క్లబ్ సౌజన య్యంలో ఏర్పాటు చేసిన బాసర పుణ్యక్షేత్ర దర్శనం కోసం విహార యాత్రకు వెళ్లారు. ఈ యాత్రను ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్ ప్రారంభించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను బాసర పుణ్యక్షేత్రం దర్శనానికై ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు స్కూల్ అసిస్టెంట్ చింత మోహన్‌ప్రసాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సండే- స్వచ్ఛత సేవా కార్యక్రమం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



కోరుట్ల మున్సిపల్ ఆధ్వర్యంలో స్థానిక మినీ ట్యాంక్‌బండ్‌పై క్లీన్ డ్రైవ్‌లో భాగంగా స్వచ్ఛ సండే - స్వచ్ఛత సేవా కార య్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మినీ ట్యాంక్‌బండ్‌పై పేరుకుపోయిన చెత్తను తొలగించి, శుభ్రపరిచారు. అనంతరం స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇండియన్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీసంకల్ప విఘ్నేశ్వరాలయంలో ఇండియన్ యూత్ ఆధ్వర్యంలో గణపతి హవనం, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుని వద్ద సామూహిక అభిషేకాలు, కుంకుమ పూజలు, ప్రత్యేకార్చనలు చేపట్టారు. ఈ వేడుకల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురభి నవీన్‌కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొలుమూరి రాజమురళి, సుదవేని మహేష్, కీర్తన, పోతుగంటి శ్రీనివాస్, కస్తూరి రమేష్, శ్రీధ్, నరేష్, దాము, నాగరాజు, కార్తీక్, లోకేష్, మనోజ్, అనీల్, మణితేజ, రాహుల్, నూతన్, లత, దివ్య, లక్ష్మీ, సవిత, సుకన్య తదితరులు పాల్గొన్నారు.


## 12 మందికి డప్పుల పంపిణీ

పాలకుర్తి, ప్రభాతవార్త.

బసంతనగర్ కేశోరాం సిమెంట్ కార్మికుడు, కాంగ్రెస్ మండల బిసి సెల్ నాయకులు తువ్వ సతీష్ యాదవ్ ఆదివారం బసంతనగర్‌కు చెందిన ఎంఆర్‌పిఎస్‌కు చెందిన 12 మందికి డప్పులు అందజేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తువ్వ సతీష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా పని చేస్తూ గత కొన్ని రోజుల నుంచి పలు సేవా కార్యక్రమాలకు చేయూతనిస్తున్నారు. ఇటీవల కొంత మంది నిరుపేద యువతుల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం చేయడంతోపాటు తాజాగా, ఆదివారం మాదిగ దండోరాకు చెందిన సభ్యులకు 12 మందికి డప్పులతోపాటు టీ షర్ట్స్ అందించారు. రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌కు అండగా తాము ఈ సేవా కార్యక్రమాలను చేపట్టినట్లు తువ్వ సతీష్ యాదవ్ పేర్కొన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కెర శ్రీనివాస్, బసంతనగర్ ఎంపిటిసి పాత భాగ్యలక్ష్మి రవీందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పర్శవేని శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు గద్దల మహేందర్, కన్నం సంపత్, కొలిపాక మొగిలి, మునిమంద పర్వతాలు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తువ్వ సతీష్ యాదవ్ తమ సంఘానికి డప్పులు, టీ షర్టులు అందించడం పట్ల దండోరా నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.




# కోరుట్ల వార్త



## కుంకుమ పూజ,దీపోత్సవం కార్యక్రమం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా చిన్నమెట్‌పల్లిలో మార్గదర్శి యూత్ అధ్వర్యంలో కుంకుమపూజ, అన్నదానం,దీపోత్స వం,ప్రత్యేకపూజలు చేశారు. కల్లూర్ గ్రామంలో వడ్డెర యూత్ అధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.పలు మండపా వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ వనతడుపుల అంజయ్య, మార్గదర్శి,వడ్డెర యూత్ సభ్యులు. భక్తులు పాల్గొన్నారు.

## కుంకుమ పూజలు,దీపారాధన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి

**-బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్**

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలం లోని పలు వినాయక మండపాలను దర్శించుకొని మండల ప్రజలందరు సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ఆ భగవంతున్ని వేడుకున్నారు. నాగేపల్లి గ్రామంలోని సి బ్లాక్ లో గణపతి నవరాత్రి ఉత్స వాల సందర్భంగా సంచలన యూత్ సభ్యుల ఆహ్వానం మేరకు మండపంలో ఏర్పాటు చేసిన గణనాధున్ని దర్శించుకున్నారు.ప్రత్యేక కుంకుమ పూజా కార్యక్రమం, అన్నప్రసాధ వితరణ,దీపారాధన కార్యక్రమంలో పాల్గొని మండలంలోని ప్రజలందరు ఆరోగ్యంగా ఉండాలని,పంటలు బాగా పండాలని మనసార ఆ దేవున్ని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో వేగోళపు రవిందర్,నాడెం శంకర్,దొమ్మటి కిరణ్,బాద్రపు స్వామి,వేగోళపు సందీప్,నాడెం శ్రీనివాస్, వేగోళపు సంతోష్ బాబు,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుల నిమజ్జనానికి ఏర్పాటు పరిశీలన

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలో వినాయక నిమజ్జనం సందర్భంగా మున్సిపల్ ఆధ్వర్యంలో వాగు ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ రాజేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాగు సమీపంలో వినాయకుల నిమజ్జనంకై వాగు ప్రాంతానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వాసికి లఘుచిత్రం ద్వారా జాతీయ అవార్డు



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : షార్ట్ ఫిల్మ్ ద్వారా నిర్మించిన ది ప్లాస్కెట్ షార్ట్ ఫిల్మ్‌ను జగిత్యాల జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ వీధికి చెందిన శ్రీమాన్ నంబి వాసుదేవ చర్య,శ్రీమాన్ సృజన చర్యలు షార్ట్ ఫిల్మ్ ద్వారా నిర్మించిన చిత్రానికి జాతీయ అవార్డును అందుకున్నాడు.జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ జ్యోతిష్యులు శ్రీమాన్ నంబి వేణుగోపాల చారి కౌశిక,మనుమడైన నంబి వాసుదేవ చార్య షార్ట్ ఫిల్మ్ నిర్మించారు.నేషనల్ స్థాయిలో లఘు చిత్రాలకు పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో పలువురికి షార్ట్ ఫిల్మ్‌లు వచ్చాయి. ఇందులో జిల్లా కేంద్రంకు చెందిన దర్శకత్వంలో రూపొందించినది ప్లాస్కెట్ అనే లఘు చిత్రం జాతీ య స్థాయిలో ప్రథమ బహుమతి అందుకుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా విచ్చేసిన పలువురు చేతుల మీదుగా రివార్డుతో పాటు మెమోంటోను అందు కున్నాడు.ఈ లఘు చిత్రానికి కెమెరామెన్‌గా ఎడిటర్‌గా వ్యవహరించగా,హీరోయిన్‌గా,హీరోగా తో పాటు నిర్మాతగా పలువురు వ్యవహ రించారు.ది ప్లాస్కెట్ షార్ట్ ఫిల్మ్‌కు జాతీయ స్థాయిలో అవార్డు అందుకున్న సందర్భంగా జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్,కళాశ్రీ అధినేత గుండేటి రాజు,శ్రీమాన్ నంబి రాం గోపాల చార్య,శ్రీమాన్ నంబి సత్యనారాయణ చార్య,శ్రీమాన్ నంబి పార్థ సారథి తదితరులు అభినందనలు తెలియజేశారు.

# కుల సంఘాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : కుల సంఘాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలో గొల్లపల్లి రోడ్డులో రజక సంఘం స్థలంలో టియుఎఫ్ఐడిసి నిధులు 2 కోట్లతో దోభి ఘాట్ నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్,స్థానిక ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్, జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ రాజేశంగౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్.ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల అవసరాలు తీర్చే బాధ్యతను బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పట్టణం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని,మాడ్రన్ దోభి ఘాట్,రైతు బజార్‌లు,రైతు వేదికలు,పార్కులు అభివృద్ధి చేసామని అన్నారు.గత ప్రభుత్వాలు అభివృద్ధి చేస్తే ఇప్పుడు తెలంగాణలో అవకాశం ఉండేది కాదని అన్నారు.ప్రభుత్వ పథకాలు నిరంతర ప్రకియ అని,ఒకే సారి అందరినీ తృప్తి పరచలేమని అన్నారు.ఆపదలో ఆదుకునే ప్రభుత్వాన్ని నాయకునికి మద్దతు పలకాలని బుజాలు పిసికే వారిని కాదని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ అనిల్,ఈఈ



సంపత్,డిఈ రాజేశ్వర్,మాజీ మున్సిపల్ చైర్మన్ దేశాయ్,మనాల కిషన్,సమిండ్ల శ్రీనివాస్, శివకేసరిబాబు, రజక సంఘం అధ్యక్షులు శంకర్,జిల్లా మండల రజక సంఘం అధ్యక్షులు నారాయణ,పోచాలు,రజక సంఘం కార్యవర్గ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లుల పరిష్కారానికి కృషి

**-ఎమ్మెల్యే సంజయ్‌కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



గత సంవత్సర కాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల జిపిఎఫ్ బిల్లులు మెడికల్ బిల్లులు,సరెండర్ బిల్లులు తొందరలో ఇప్పించే విధంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావుతో మాట్లాడి పరిష్కారం అయ్యేలా చూస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్, పిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాళ్ల అమర్నాథ్‌రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినపెల్లి ఆనందరావు ఆధ్వర్యంలో నిర్వహించబడిన జిల్లా కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైనారు.వారు మాట్లాడుతూ పదోన్నతులు,బదిలీల కోసం ప్రభుత్వం ఉత్తర్వులిచ్చినప్పటికీ కొందరు ఉపాధ్యాయులు కోర్టుకు వెళ్లడం వల్ల ఆటంకం కల్గి ఆలస్యంగా నైనా ప్రస్తుతం జరుగుతున్నాయని వారు తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం ఉపాధ్యాయుల,ఉద్యోగుల పక్షపాతి అని అందుకే రెండు సార్లు పిఆర్సీ ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిదన్నారు.పిఆర్టీయు భవనానికి ఎమ్మెల్యే రూ.3 లక్షలు,ఎమ్మెల్సీ ఎల్.రమణ రూ.5 లక్షలు మంజూరుచేయడం ఆనందకరమన్నారు.పిఆర్టీయుటిఎస్ రాష్ట్ర కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు మాట్లాడుతూ ఎలాంటి ఆటంకం లేకుండా ఉపాధ్యాయ పదోన్నతులు బడితే ఆ బదిలీల ప్రక్రియ సజావుగా కొనసాగుతున్నదని అన్నారు.రాష్ట్రంలోని అన్ని పాఠశాలలో అల్పా హారం ప్రవేశపెట్టడం హర్షించదగ్గ విషయ మని కొనియాడారు.కెజివివిలకు టైంస్కేలు, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు సెలవులు ఇప్పించడానికి కృషి చేస్తానని అన్నారు.సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్య పరిష్కారానికి కృషి చేసి,సమ్మె కాలానికి జీతం ఇప్పించడానికి ప్రయత్నిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎం.తిరుపతిరెడ్డి,ప్రధాన కార్యదర్శి జైపాల్‌రెడ్డి, పెద్దపల్లి అధ్యక్షులు కర్రు సురేష్,పంచాయతీరాజ్ ఉపాధ్యాయ సంఘ పత్రికా సంపాదకులు జాలి మహేందర్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎవిన్ రాజు,రెడ్డి పూటూరి మహేష్,సంధి శ్రీనివాస్‌రెడ్డి, కోవెల సత్యనారాయణ,బొమ్మిన చిన్నయ్య, జమీల్,వెంకట సుదీర్గంగా ధర్సత్య నారాయణ రావు,పొన్నం రమేష్,సత్యరాజ్, సురేఖ,జమున, జయప్రద,వసంత,చందన,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మచ్చ రాజశేఖర్ పాల్గొన్నారు.

# మున్నూరుకాపు వర్తక వ్యాపార సంఘ అధ్యక్షులుగా అంజయ్యపటేల్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : మున్నూరుకాపు వర్తక వ్యాపార సంఘం జగిత్యాల అధ్యక్షులుగా దీటి అంజయ్య పటేల్,ప్రధాన కార్యదర్శిగా జంగిలి రవికుమార్‌లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు లింగారెడ్డి,రాజేశంలు తెలిపారు.ఆదివారం స్థానిక ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.మున్నూరుకాపు వర్తక వ్యాపార సంఘం ఉపాధ్యాక్షులుగా రాచకొండ శ్రీనివాస్,చెవుల రవీంధర్,శంకర్,అత్తినేని రవి,కోశాధికారిగా గంగాధర్,సహాయ కార్యదర్శులుగా మహేంధర్,చిరంజీవి, రమేష్,శ్రీకాంత్,కార్యవర్గ సభ్యులుగా హరీష్,ఉదయ్‌కుమార్,రవీంధర్, ఈశ్వర్,నాగరాజు,రవీంధర్,ఉమాపతి,రాజేంధర్,కృష్ణ,కొక్కు రవిలు ఎన్నికైనట్లు తెలిపారు.గౌరవ సలహాదారులుగా డా.పంబి సురేష్,పులిశెట్టి శ్రీనివాస్,చైతన్య,కొలగాని మధు,బండారి రాజుకుమార్,ముసిపట్ల రాజేంధర్,చంద్రమౌళి,రాజశేఖర్,గంగారాం,భూమయ్య,రమేష్‌లు,నియమితులైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్న సందర్భంలో పలువురు హర్షం వ్యక్తం చేశారు.



# జగిత్యాల వార్త



## జాబితాపూర్ గల్లీ బాయ్స్ ఆధ్వర్యంలో అన్నదానం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలో ఆదివారం గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గల్లీ బాయ్స్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం చేపట్టారు.అనంతరం గ్రామ సర్పంచ్ అంకం మమత సతీష్,ఎంపిటిసి చిత్తారి స్వప్నశ్రీనివాస్,గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బొమ్మకంటి రంజిత్,జాగిరి ప్రశాంత్,బుర్ర శ్యామ్,సంజీవ్,మధు,అరీఫ్,సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాములపల్లి గణపయ్యను దర్శించుకున్న కోమల్ల జలేంధర్

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కోమల్ల జలేంధర్ శనివారం రోజున గణనాథుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శ్రీరాములపల్లి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కోమల్ల జలేంధర్,జగిత్యాల జిల్లా ముదిరాజ్ సంఘం యూత్ ఉపాధ్యాక్షులు బొండ్ల నాగరాజ్‌ను సన్మానించారు.ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ బోయపోతు గంగాధర్,ముదిరాజ్ కుల బాంధవులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి

**-డిఎస్పీ వెంకటస్వామి**

ధర్మపురి,ప్రభాతవార్త :



అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని,ఎవరైనా అపరిచిత వ్యక్తులు అనుమానస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని జగిత్యాల డిఎస్పీ వెంకటస్వామి అన్నారు.జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ ఆదేశాల మేరకు ధర్మపురి మండల కేంద్రంలో ఆదివారం గిరకల కాలనీ,దుర్గా కాలనీలో కార్డన్ అండ్ సర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వాహనాలు తనిఖీ చేపట్టగా సరైన పత్రాలు లేని యాభై ద్విచక్ర వాహనాలతో పాటు మూడు ఆటోలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని సూచించారు.నేరాలను అదుపు చేయడానికి ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సిఐ రమణ మూర్తి,ఎస్సైలు దత్తాద్రి,రామకృష్ణ,సందీప్,శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో దేశానికే ఆదర్శంగా తెలంగాణ

**-ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

మల్లాపూర్ - ప్రభాతవార్త :
సంక్షేమ పథకాల అమలులో దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం మారిందని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. ఆదివారం మల్లాపూర్ మండల కేంద్రంలోని కెఎంఆర్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన పెన్షన్ లబ్దిదారుల కార్డు పంపిణీ కార్యక్రమంలో ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు, కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లబ్దిదారులకు కార్డులను పంపిణీ చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ దేశానికే వెన్నుముకగా మారిందని వ్యవసాయ రంగంలో తెలంగాణ దేశంలో అన్ని రాష్ట్రాల కంటే గొప్ప స్థానంలో ఉందని విద్య, వైద్య ఉపాధి రంగంలో మెరుగైనస్థానాన్ని సంపాదించుచుందని కారొపరేట్ హాస్పిటల్‌కు ధీటుగా నేడు గవర్నమెంట్ హాస్పిటల్ నడపబడుతున్నాయని గొప్ప గొప్ప పథకాలకు ఆవిష్కరణగా నేడు తెలంగాణ పేరుగాంచిందని కెసిఆర్ ఆలోచన విధి విధానాలలో తెలంగాణ ముందంజలో నడుస్తుందని ఐటీ రంగంలో దేశంలో అగ్రగామిగా తెలంగాణ ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్,



మల్లాపూర్ మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు తోట శ్రీనివాస్, మాజీ జడ్పిటిసి దేవ మల్లన్న, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, ఎంపిటిసిలు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మెను ఆపే ప్రసక్తే లేదు

**-అణిచివేత ధోరణి ఆపాలి**

**-ఎంత భయపెడితే అంత సమ్మెను ఉధృతం చేస్తాం**

**-ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షురాలు సాయిశ్వరి**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :
పట్టణంలోని ఆర్డీఒ కార్యాలయం ముందు అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేయాలని నిరవధికంగా చేస్తున్న సమ్మె 14వ రోజుకు చేరుకోగా అంగన్‌వాడీల డిమాండ్లను తెలంగాణ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని ఆదివారం సమ్మె నిర్వహించారు. ఈ మేరకు ఏఐటయుసి రాష్ట్ర అధ్యక్షురాలు సాయిశ్వరి మాట్లాడుతూ ఎండనక వాననక లెక్క చేయకుండా టెంట్ కింద కూర్చుంటూ అనారోగ్యం పాలవుతున్న కూడా నిరహార దీక్షలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. నాలుగురోజుల క్రితం కలెక్టర్‌కి వినతి పత్రం ఇచ్చిన స్పందించడం లేదని వారు తీవ్ర భయభ్రాంతులకు గురి చేస్తూ తాళాలు పగులగొడుతూ భయపెడుతున్నారాని తెలిపారు. మీరు ఎంత భయపెడితే అంత సమ్మెను ఉధృతం చేస్తామని ప్రభుత్వంకు తెలియజేశారు. అంగన్‌వాడీలను పర్మినెంట్ చేస్తూ కనీస వేతనం రూ.26వేలకు పెంచాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిఆమండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు భాగ్యలక్ష్మి, నజీమా,మాదస్తు లక్ష్మి, సుమలత, దీప, సంధ్యారాణి, రజిత, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ న్యాయవాదుల సదస్సుకు మెట్‌పల్లి న్యాయవాది

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :
బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ఆదివారం నిర్వహించిన అంతర్జాతీయ న్యాయవాదుల సదస్సుకు మెట్‌పల్లి మండలంలోని వెంపేట గ్రామానికి చెందిన హైకోర్టు న్యాయవాది అల్లూరి దివాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఇట్టి సమావేశానికి భారత ప్రధాన మంత్రి నరే ంద్ర మోడీ, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, అమిత్‌షా, కేంద్ర హోం శాఖ మంత్రి, కేంద్ర న్యాయశాఖ మంత్రి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు, వివిధ దేశాల నుండి న్యాయవాద ప్రతినిధులు, భారతదేశంలోని అన్ని రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న న్యాయవాదులు అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మెన్ మిశ్రా, తెలంగాణ హైకోర్టు



అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె నాగేశ్వర్‌రావులు పాల్గొన్నారు.

# ప్రజా ఆశీర్వాద యాత్రను విజయవంతం చేయండి

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు**
**పోతిపెద్ది కిషన్ రెడ్డి**

ముత్తారం, ప్రభాతవార్త.



మంథని నియోజక వర్గంలో బిఆర్ఎస్ నియోజక వర్గ ఇన్‌ఛార్జి, పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద యాత్రను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి కోరారు. ఆదివారం ముత్తారం మండలం ఓడేడు గ్రామంలోని తన స్వగృహంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్‌తో కలిసి నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వారు విలేకరుల మాట్లాడుతూ ముత్తారం మండలంలోని అడవీ శ్రీరాంపూర్ చౌరస్తా నుంచి సోమవారం జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ప్రజా ఆశీర్వాద యాత్రను మొదలు పెడుతారని తెలిపారు. అడవీ శ్రీరాంపూర్ మీదుగా ఖమ్మంపల్లి బ్రిడ్జీ ద్వారా మల్హర్ మండలం చేరుకుంటారని తెలిపారు. నియోజక వర్గంలోని 11 మండలాల్లో 311 కిలోమీటర్ల మేర ఈ ప్రజా ఆశీర్వాద యాత్ర జరుగుతుందని తెలిపారు. సోమవారం నుంచి 15 రోజుల పాటు ఈ ప్రజా ఆశీర్వాద యాత్ర కొనసాగుతుందని చెప్పారు. చివరగా మంథనిలో ఈ ప్రజా ఆశీర్వాద యాత్ర ముగుస్తుందని తెలిపారు. మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధూకర్‌ను రానున్న ఎన్నికల్లో గెలిపించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ప్రజా ఆశీర్వాద యాత్రను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ముత్తారం మండల బిఆర్ఎస్ పార్టీలో ఎలాంటి విబేధాలు లేవని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్, ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు అల్లం తిరుపతి, సర్పంచ్‌లు సిరికొండ బక్కారావు, తుంగాని సమ్మయ్య యాదవ్, మేడగోని సతీష్, వేల్పూరి సంపత్ రావు, ఎర్రం శారద సదానందం, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వద్ద అన్నదానాలు

పాలకుర్తి, ప్రభాతవార్త.
మండలంలోని పలు గణేష్ మండపాల వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. మండలంలోని పలు గ్రామాల్లో దాతలు ఈ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధానంగా బసంతనగర్ వర్కర్స్ కాలనీలో జరిగిన కార్యక్రమానికి కేశోరాం గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు బయ్యపు మనోహర్ రెడ్డి, మాజీ కార్మిక నాయకుడు కౌశిక హరి, హాజయ్యారు. కేశోరాం గుర్తింపు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి దాడి మహేష్ ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. వర్కర్స్ కాలనీ తోపాటు జె టైప్‌లో కూడ జరిగిన అన్నదాన కార్యక్రమానికి బయ్యపు మనోహర్



రెడ్డి, కౌశిక హరి హాజరయ్యారు. వర్కర్స్ కాలనీలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కంపెనీ కార్మికుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# మెట్‌పల్లి వార్త

## ఆకాల వర్షానికి దెబ్బతిన్న పంటల పరిశీలన

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి దెబ్బతిన్న పంటలను బిఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. ఏడూమోటలపల్లి గ్రామంలో వర్షానికి పడిపోయిన వరిని పరిశీలించారు. రైతు బంధు సమితి మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేంధర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ రాజు అంజనేయులు, సర్పంచ్ ఇస్లావత్ రవి నాయక్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ నగావత్ తిరుపతి నాయక్, నాయకులు జీవన్ నాయక్ తదితరులు పరిశీలించారు.

## బూత్ కమిటీల పరిశీలన

పెగడపల్లి - ప్రభాతవార్త :




మండల కేంద్రంలో స్వశక్తికరణ్ అభియాన్‌లో భాగంగా బిజెవైయం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొనకల్ నవీన్ బూత్ కమిటీలను ఆదివారం పరిశీలించి నాయకులకు పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గంగుల కొమురెల్లి, బతికపల్లి ఎంపిటీసీ సభ్యులు చింతకింది అనసూర్య, జిల్లా అధికార ప్రతినధి మర్రిపెల్లి సత్యం, నాయకులు కొత్తూరి బాబు, సంకిటి రవీంధర్ రెడ్డి, పల్లె మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కనపడితే సమాచారం ఇవ్వండి

**- దొంగతనాలకు పాల్పడ్డ వారి ఫొటోలు**
**సిసి పుటేజ్ ద్వారా విడుదల**

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలంలో ఇటీవల వరుస దొంగతనాలు జరుగుతుండగా, అందుకు సంబంధించిన ఫొటోలను చందుర్తి పోలీసులు సిసి ఫుటేజ్‌లను విడుదల చేశారు. గత వారం రోజుల క్రితం మండలంలో మూడపల్లి అనుబంధ గ్రామం గోస్కులపల్లిలో రెండు ఇండ్లలో చోరీకి పాల్పడి బంగారు ఆభరణాలు అపహరించారు. తాజాగా శనివారం మల్యాల గ్రామంలో ఓ ఇంట్లో చొరబడి ఏడు తులాల బంగారు ఆభరణాలను అపహరించారు. ద్విచక్ర వాహనాలపై నెంబర్ ప్లేట్ లేకుండా మూతికి దస్తి ధరించి వెళ్తుండగా, ఇట్టి ఫొటోలు సిసి కెమరాకు చిక్కాయి. ఎవరికైనా వీరు కనబడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని మీడియా ద్వారా కోరారు.

# అభ్యుదయ రైతు పన్నాల తిరుపతిరెడ్డికి ఆత్మీయ సత్కారం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



హైదరాబాద్‌లోని బేగంపేట్ హరిత హోటల్‌లో ఆదివారం యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ,మాజీ వ్యవసాయ శాఖ ఏడి.అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో అన్నదాతకు ఆత్మీయ సత్కారం పేరుతో జరిగిన కార్యక్రమంలో లక్ష్మీపూర్ రైతు పరస్పర సహకార సంఘం చైర్మన్,బిజెపి నాయకులు పన్నాల తిరుపతిరెడ్డికి సిబిఐ మాజీ జెడి.లక్ష్మినారాయణ,తెలంగాణ ఆర్డీఐ కమీషనర్ గుగులోత్ శంకర్‌నాయక్ చేతులమీదుగా అభ్యుదయ రైతు అవార్డుతో పాటు ఆత్మీయ సత్కారం జరిగింది.గత కొన్ని సంవత్సరాలుగా రైతుల సమస్యలపై తనదైన శైలిలో రైతులని ఐక్యం చేస్తూ ప్రభుత్వాలు దిగివచ్చేలా పోరాటం చేస్తూ గత లోక్‌సభ ఎన్నికల్లో పసుపు రైతు సమస్యని దేశం దృష్టిలో పడేవిధంగా 175 మందితో నామినేషన్ వేయించడం,మొక్కజొన్న కొనుగోలు విషయంలో ప్రభుత్వం దిగివచ్చేలా పోరాటంతో పాటు,రైతులను సంఘటీతం చేస్తూ వరి,నువ్వుల విత్తనోత్పత్తి,సన్నధాన్యం పండించి వాటిని లక్ష్మీపూర్ రైస్ బ్రాండ్ పేరుతో వినియోగదారులకు అందించడం,లక్ష్మీపూర్ సొసైటీ ఆధ్వర్యంలో రెండు ధాన్యం కొనుగోలు కేంద్రాలను విజయవంతంగా నడిపించడం వంటి సేవలను గుర్తింపుగా ఈ అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది.ఈ సందర్భగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఇలాంటి సత్కారాలు గుర్తింపుతో పాటు మరింత బాధ్యతను పెంచుతాయని,ఇక ముందు కూడా ఇదే స్పూర్తితో రైతులను ముందుకు నడిపిస్తానని,రైతులు పంటలు పండించాడమే కాదు వాటిని వ్యవసాయ ఉత్పత్తులుగా మార్చి లాభసాటిగా మార్కెటింగ్ చేసుకోవడంపై మరింత ముందుకు వెళ్లే విధంగా కృషి చేస్తానని,ఈ అవార్డుకు ఎంపిక చేసిన జ్యూరి సభ్యులకు,సంస్థకు,తన ప్రయాణంలో తోడుగా నిలిచిన రైతులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.సొసైటీ వైస్ చైర్మన్ గర్వందుల చిన్న గంగయ్య,మాజీ వైస్ చైర్మన్ మామిడి తిరుపతిరెడ్డి,డైరెక్టర్ కొట్టాల మోహన్‌రెడ్డి,గడ్డం రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపంలో పూజలు నిర్వహించిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని ఉప్పర్‌పేట్ 12 వార్డులో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ఆదివారం జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మహిళలు,కులపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి గురుకుల విద్యార్థుల విజయకేతనం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా స్థాయిలో జరిగినటువంటి ఎస్‌జిఎఫ్ అండర్ 17 జిల్లా స్థాయి క్రీడలలో భాగంగా బాలుర విభాగంలో మేడిపల్లి గురుకుల పాఠశాలకు చెందినటువంటి విద్యార్థుల కబడ్డీ,కోకో,క్రీడలలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో విజయకేతనం ఎగురవేశారు.విద్యార్థులను పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ పి.వెంకటేశ్వర్‌రావు,ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ నిరంజన్,సురేష్,శ్రీధర్,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులను అభినందించారు.

## నేరాల నియంత్రణకే కార్డన్ సెర్చ్

కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :

శాంతి భద్రతల పరిరక్షణకే కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు ఈస్‌గాం ఎస్ఐ రామన్‌కుమార్ అన్నారు. కుమ్రం భీం జిల్లా ఎస్పి సురేష్‌కుమార్,కాగజ్‌నగర్ డీఎస్పి కరుణాకర్ ఆదేశాల మేరకు కాగజ్‌నగర్ మండలంలోని అన్‌కోడ గ్రామంలో ఆదివారం కార్డన్ సెర్చ్ నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటా తనిఖిలు నిర్వహించారు. అనంతరం ఎస్ఐ రామన్‌కుమార్ మాట్లాడుతూ ప్రజల భద్రతే పోలీసుల ధ్యేయమని అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయక మండలి సభ్యులు పలు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలన్నారు. సైబర్ నేరాలు, డయల్ 100, సీఈఐఆర్ పోర్టల్, ట్రాఫిక్ నియమాలు తదితర వాటిపై అవగాహన కల్పించారు.

## వచ్చేనెల మొదటి వారంలో మంత్రి కెటిఆర్ జగిత్యాల రాక

**-స్థలం పరిశీలన చేసిన మంత్రి కొప్పులఈశ్వర్,కలెక్టర్,ఎస్పీ,ఎమ్మెల్యే**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఐటీ పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ జగిత్యాలలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి వచ్చే అక్టోబర్ నెల మొదటి వారంలో రానున్న నేపథ్యంలో సభా స్థలాన్ని ఎంపిక చేసే సందర్భంగా పండ్ల మార్కెట్ చల్‌గల్,వివేకానంద మినీ స్టేడియాన్ని పరిశీలించారు.మంత్రి కొప్పుల ఈశ్వర్,ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత,స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజేశంగౌడ్,జిల్లా కలెక్టర్ యాస్మిన్‌భాష,ఎస్పీ భాస్కర్,అదనపు కలెక్టర్ దివాకర్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్‌గౌడ్,ఆర్డీవో నరసింహమూర్తి,డిఎస్పీ వెంకటస్వామి,సిఐలు వెంకటేశ్వర్లు అరిఫ్ అలీఖాన్ తదితరులు.

## జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం

**-జిల్లా కార్యదర్శి నాందేవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాల్**

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆదివారం భాజపా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ నూతన జిల్లా నాయకులను నియమించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ కుమ్రం భీం జిల్లా కార్యదర్శిగా ఆదే నాందేవ్, జిల్లా కార్యవర్గ సభ్యుడిగా గౌత్రే గోపాల్‌ను నియమించి నియామక పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. తమపై నమ్మకంతో జిల్లా కార్యదర్శి, జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమించడం పట్ల ఆదే నాందేవ్, గౌత్రే గోపాల్‌లు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో కుమ్రం భీం జిల్లాలో పార్టీ బలోపేతానికి తమవంతు కృషిచేస్తామని నియామకానికి సహకరించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్రం భీం జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, జిల్లా అధికార ప్రతినిధి లెండుగురె శ్యామ్‌రావు, జిల్లా ఉపాధ్యాక్షులు, సిర్పూర్ మండల ఇంచార్జి ముత్తు అశోక్‌కుమార్, సీనియర్ నాయకులు టాగూర్ విజయ్‌సింగ్, దిలిప్, లెండుగురె గోపి, ఆదె లక్ష్మణ్, లెండుగురె శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త



## స్వచ్ఛత తోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం అవుతుంది

**-ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి**

చిగురుమామిడి, ప్రభాతవార్త



స్వచ్ఛతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం అవుతుందని, ఇంటి పరిసరాల్లో, వీధుల్లో చెత్తా చెదారం లేకుండా చూసుకోవాలని, ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని ఎంపిపి కొత్త వినీత కొత్తశ్రీనివాస్‌రెడ్డి చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామస్థులను కోరారు. వీరు మాట్లాడుతూ గ్రామపంచాయితీలు సేకరించే తడి, పొడిని చెత్త బుట్టల ద్వారా తమ ఇంటి పరిసరాల్లో ఉండే చెత్తను జీపీ ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డుకు తరలించడం జరుగుతుందన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా సుందరగిరి గ్రామంలో ఆదివారం రోజున వేంకటేశ్వర ఆలయంలో స్వచ్ఛత కార్యక్రమం చేపట్టి ఆలయ ఆవరణం అంతా శుభ్రం చేశారు. సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, ఎంపిటీసీ తిరుపతి, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి రాజేశ్వర్‌రావు, వార్డు సభ్యులు శంకర్, దిలీప్, మహిళా సంఘాల సీఏలు వసంత, లత, గ్రామ పంచాయితీ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నందగిరి వాసికి తెలుగు వెలుగు జాతీయ పురస్కారం

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని నందగిరి గ్రామానికి చెందిన ఒగ్గు పూజారి సింగారపు ఓదెలు తెలుగు వెలుగు జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. తెలుగు వెలుగు జాతీయ పురస్కారాన్ని అందుకున్న ఓదెలును గ్రామ సర్పంచ్ గాజుల రాకేష్ అదివారం గ్రామంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం మండల అధ్యక్షులు గాజుల గంగమల్లేశం, మక్కపెల్లి మొండయ్య, సాయవేని కనుకయ్య, మారంపెల్లి శంకర్ తదితరులు ఉన్నారు.

## వినాయకునికి 108 రకాల మహా నైవేద్యాలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గణపతి నవరాత్రోత్సవాలు పురస్కరించుకుని గంభీరావుపేట మండల కేంద్రంలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో అచ్చయ్య స్వామి ఆలయంలో నెలకొల్పిన వినాయకునికి ఆదివారం 108 రకాల మహా నైవేద్యాలు సమర్పించారు. వైశ్య సంఘానికి చెందిన పలువురు మహిళలు భక్తిశ్రద్ధలతో వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళహారతులతో పాటు 108 రకాల మహా నైవేద్యాలను వినాయకునికి సమర్పించారు. ఆలయ పుజారి సంకెపల్లి సుధాకర్‌శర్మ వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చు కృష్ణమూర్తి, ఉత్సవ కమిటి అధ్యక్షులు ఉప్పల కృష్ణమూర్తిలతో పాటు సంఘ సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రామగుండం కమీషనరేట్‌లో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో ఆదివారం వినాయకుని నిమజ్జన వేడుకలను నిర్వహించారు. పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి, పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్, మంచిర్యాల డిసిపి సుధీర్ కేకన్‌తో కలిసి పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం హెడ్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో సిపి స్వయంగా వడ్డించారు. అనంతరం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో గత ఆరు రోజులుగా విశేష పూజలు అందుకున్న గణనాథుని శోభాయాత్రను సిపి ప్రారంభించగా, గణపతి దేవుని ప్రతిమను డప్పు వాయిదాలతో, పోలీసు అధికారులు, సిబ్బంది, పిల్లలు అందరూ ఆనందోత్సవాల నృత్యాలతో కోలాహలం మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి తులా శ్రీనివాస రావు, పెద్దపల్లి ఏసిపి ఎడ్ల మహేష్, బెల్లంపల్లి ఏసిపి సదయ్య, జైపూర్ ఏసిపి మోహన్, టాస్క్‌ఫోర్స్ ఏసిపి మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, ఎఆర్ ఏసిపి మల్లికార్జున్, వివిధ విభాగాల ఇన్‌స్పెక్టర్లు, పెద్దపల్లి, మంచిర్యాల పరిధిలోని సిఐలు, ఆర్ఐలు దామోదర్, మల్లేశం, వామనమూర్తి, శ్రీధర్, విష్ణు ప్రసాద్, ఆర్ఎస్ఐలు, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.



# కార్మిక పిల్లలకు ఉపాధి కల్పించడమే లక్ష్యం

**- ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ నాగేశ్వర్ రావు**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ భవన నిర్మాణ రంగంలో పని చేసే కార్మికుల పిల్లలకు సాంకేతిక రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ కో ఆర్డినేటర్ నాగేశ్వర్ రావు అన్నారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో సెట్విన్, తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ సంయుక్తంగా యువతకు స్వయం ఉపాధి నైపుణ్యాభివృద్ధికి శిక్షణ అందించి, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్లేస్ మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ డ్రైవ్‌లో 16 కంపెనీలు పాల్గొనగా, 210 మంది నిరుద్యోగులు హాజరైనట్లు అధికారులు పేర్కొన్నారు. ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 125 మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు రాగా, వారికి నియామకపు పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ లీడ్ సూరిబాబు పాల్గొన్నారు.

# గ్రంథాలయ నిర్మాణాన్ని వేరే చోటకి మార్చాలి

**- రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల డిమాండ్ - సిపిఎం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్‌లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు నూతన భవనం కట్టించాలని, గ్రంథాలయాన్ని వేరే చోటకి మార్చాలని రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ పెద్దపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల కూల్చి, దాని స్థానంలో గ్రంథాలయాన్ని నిర్మించాలని తప్పుడు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, ఇది సరైంది కాదని అన్నారు. శిథిలావస్థలో ఉన్న భవనాన్ని తొలగించి, దాని ప్లేస్‌లో కొత్త భవనం కట్టించి, ఈ జిల్లాలో పేద విద్యార్థులకు చదువు అందించాలని, అనేక సంవత్సరాలుగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పోరాటాలు జరుగుతున్నాయని, దానిని పక్కన పెట్టి ఈ రోజు దానని వ్యతిరేకిస్తూ ఆ కాలేజీలో ఉండే పిల్లలు ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గ్రంథాలయ నిర్మాణ శంకుస్థాపన చేయడానికి వచ్చిన మంత్రికి ఇది సరైంది కాదని, సమస్యలు విన్నవించుకుంటామని వెళ్లి నాయకులపై దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. వెంటనే గ్రంథాలయ నిర్మాణాన్ని వేరే చోటకి మార్చి, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు నూతన భవనం అన్ని సౌకర్యాలతో నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అన్ని పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, టిడిపి జిల్లా అధ్యక్షులు అక్కపాక తిరుపతి, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, సంపత్, బిసి సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీమన్నారాయణ, బీఎస్పీ నాయకులు శారద, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జిల్లాల ప్రశాంత్, సీపల్లి రవీందర్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మోదంపల్లి శ్రావణ్, అశోక్, రామలక్ష్మి, బొబ్బిలి రాకేష్, మల్యాల శివ సాయి, కలవేన మహేష్, ఎలబోతారం మహేష్, విద్యార్థులు ప్రతిమ, ప్రవళిక, కావ్య, సాయి ప్రియ, రవళి తదితరులున్నారు.

## కాంగ్రెస్,బిఆర్ఎస్ ప్రభుత్వాలు హామీలు

# కేవలం ఎన్నికల వరకే : దాసరి ఉష



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త:** కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ల,గంగారం గ్రామంలో 43వ రోజు మన ఊరు-మన ఉష కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బిఎస్పీ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ దాసరి ఉష ఇంటింటికి ఏనుగు గుర్తుత పరిచయం చేస్తూ కాంగ్రెస్,బిఆర్ఎస్ ప్రభుత్వాల దోపిడిని ఎండగాడుతు ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటూ బిఎస్పి ప్రభుత్వం లోకి వస్తే అందించే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల హామీలు కేవలం ఎన్నికల వరకే అన్నారు.కేవలం అధికారం పీఠంపై కూర్చోవడానికి దొంగ హామీల ఇస్తున్నారన్నారు. టిడిపి మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత కాంగ్రెస్ కాంగ్రెస్ టిపిసిసి ఉపాధ్యక్షులు విజయరమణారావు ఊరురా తిరుగుతూ అధికార దాహంతో హామీలు ప్రకటించే ముందు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న రాజస్థాన్,చత్తీస్గఢ్,కర్ణాటక,హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాలలో మీరు చెప్పే హామీలు అమలు పరుస్తున్నారా.? ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఏ రాష్ట్రంలో మీరు ప్రకటించే హామీలు అమలు చేయలేనిది తెలంగాణలో ఏ విధంగా అమలు పరుస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్,బిఆర్ఎస్ ప్రభుత్వాలు దొంగ హామీలను నమ్మి మోసపోవద్దని కేవలం బహుజనులకు న్యాయం చేసే పార్టీ ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి అసెంబ్లీ కోశాధికారి ఎండి రియాజ్, కాల్వశ్రీరాంపూర్ మండల అధ్యక్షులు కుమ్మరికుంట రవికుమార్, మండల ఉపాధ్యక్షులు కొర్రె కిరణ్,కోశాధికారి రాము, కాల్వశ్రీరాంపూర్ గ్రామ మహిళా కన్వీనర్ కుమ్మరి కుంట శారద, మెర్గవెన సంపత్,గజ్జుల శ్రీకాంత్, ఉప్పు శ్రీలత, జగిలకు సుమలత, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- సత్వరమే ప్రభుత్వం చర్చలు జరపాలి - సిఐటియు జిల్లా కన్వీనర్ రాజలింగం**

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త:** తమ డిమాండ్ల సాధన కోసం గత 14 రోజులుగా అంగన్వాడీ ఉద్యోగులు సమ్మె చేస్తున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోవడం బాధాకరమని వెంటనే ప్రభుత్వాలు చర్చలు జరపాలని సిఐటియు జగిత్యాల జిల్లా కన్వీనర్ ముదుగం రాజలింగం డిమాండ్ చేశారు.గత కొన్ని రోజులుగా ఆర్డీవో ఆఫీస్ ఎదుట అంగన్వాడీలు చేస్తున్న సమ్మె శిబిరాన్ని ఆదివారం సిఐటియు నాయకులు సందర్శించి మద్దతు ప్రకటించారు.ఈ కార్యక్రమానికి వచ్చిన సిఐటియు జిల్లా కన్వీనర్ రాజలింగం మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తున్నారన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ ఉద్యోగ సంఘాలతో చర్చలు జరపకపోవడం బాధాకరమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని,కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్ టీచర్లకు 10 లక్షలు,ఆయాలకు 5 లక్షలు చెల్లించాలని కోరారు.అలాగే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు.ఈ రోజు నిరసన కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీలు తమ కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కన్వీనర్లు ఇందూరి సులోచన, ఎంఎ చౌదరి, అంగన్వాడీ టీచర్లు సరిత, స్వప్న, శారద, కళావతి, గంగజమున, జ్యోతి, సౌజన్య, మమత, రజిత, పద్మలతో పాటు పలువురు టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.



# తెలంగాణ హైకోర్టు టిఎస్‌పిఎస్సీ గ్రూప్-I ప్రిలిమ్స్ రద్దు

**- తీరుపై నిరసన వ్యక్తం చేసిన భారత్ సురక్ష సమితి నాయకులు**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో స్థానిక తహశీల్ చౌరస్తా వద్ద టిఎస్‌పిఎస్సీ బోర్డు తీరుపై నిరసన వ్యక్తం చేశారు.నాయకులు మాట్లాడుతూ టిఎస్‌పిఎస్సీ బోర్డు నిర్లక్ష్యం వల్ల ఎంతో మంది అభ్యర్థులు జీవితాలు రోడ్డుమీద వద్దాయని మండిపడ్డారు.దేశంలోనే ఎక్కడాలేని విధంగా పేపర్ లీకులతో పరీక్షలు రద్దులతో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచిందన్నారు.గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష రెండోసారి రద్దు కావడం దురదృష్టకరమన్నారు.ఇది ప్రభుత్వ నిర్లక్ష్య పూరిత వైఖరికి నిదర్శమని గతంలో టిఎస్‌పిఎస్సీ నిర్వహించిన గ్రూప్ 1 ఇతర ప్రశ్నపత్రాలు అమ్ముకోడానికి ప్రయత్నించి లక్షలాదిమంది నిరుద్యోగుల జీవితాలను రోడ్డున వదేసిందని ఆరోపించారు.అనేక రెండో సారి జూన్ 11న రెండోసారి పరీక్ష జరగ్గా,రాష్ట్రం వ్యాప్తంగా 2.32లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. అయితే బయోమెట్రిక్ వివరాలు తీసుకోకపోవడం హాల్ టికెట్ నెంబర్ లేకుండా ఓఎంఆర్ షీట్ ఇవ్వడంపై పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించడంతో రెండోసారి గ్రూప్ 1 పరీక్ష రద్దు చేయడం జరిగిందన్నారు.వెంటనే సిఎం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎసిఎస్ రాజు,జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, నారెందులా శ్రీనివాస్,బొతెట్టి దుబ్బారాజం, కస్తూరి లక్ష్మారెడ్డి, మారిశెట్టి సూర్యప్రకాష్,ఎదమల వెంకన్న వనమాల సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ బందారి మల్లికార్జున్, గడను భూమన్న, ఎండి శేమియుద్దీన్, సిరిపురం గంగారాం, మహేష్, సంపత్‌రావు, బోగ దేవన్న, కొత్తకొండ బలన్న, జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.



# వినాయకుని నిమజ్జనం శాంతియుతంగా చేసుకోవాలి

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలంలోని 26 గ్రామాల్లో వినాయక విగ్రహ నిమజ్జనం శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్ఐ ఆసిఫ్ అన్నారు. ఆదివారం వీణవంక మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో గణపతి ఉత్సవ కమిటి నిర్వాహకులతో ఎస్ఐతో పాటు విద్యుత్ ఇంజనీర్ రామూర్తి లు మాట్లాడుతూ... వినాయక నిమజ్జనం సమయంలో పాటించాల్సిన నియమాలు, పలు సూచనలను నిర్వాహకులకు వివరించారు.



# ఎంఎస్‌పీని చట్టబద్ధం చేయాలి

**- మాజీ ఎమ్మెల్యే సంద్యాల నర్సింహా రెడ్డి**



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** దేశంలో అన్ని రకాల పంటలకు వాస్తవ పెట్టుబడి, రైతు కష్టానికి మిగలాల్సిన ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకుని వాస్తవిక ఎంఎస్‌పీకి చట్టం బద్ధత తీసుకురావాలని, ఎరువులు, విత్తనాలు ఉచితంగా అందించి ఇన్‌పుట్ సబ్సిడీని పెంచాలని, ఇవేమీ చేయకుండా రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని అధికారంలోకి వచ్చిన కేంద్ర బీజేపీ సర్కారు 9 ఏండ్లలో వ్యతిరేక చర్యలకే పూనుకుందని, రాష్ట్రంలోనూ రైతుబంధు ఒక్కటే ఇచిన, మిగిలిన రైతుల సౌకర్యాలను దూరం చేశారని, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ముకుందలాల్ మిశ్రాభవన్‌లో మూడు రోజులుగా నిర్వహిస్తున్న తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర స్థాయి శిక్షణాతరగతుల్లో బోధించేందుకు ఆదివారం నర్సింహారెడ్డి వచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలోని సాగు రంగాన్ని ప్రైవేటు పరం చేసేందుకు, వ్యవసాయ కాంట్రాక్టీకరణ తీసుకొచ్చేందుకు, కేంద్రం అడుగులు వేస్తోందన్నారు. అంబానీ, ఆదానీలకు దోచిపెట్టేందుకు చట్టాలు తీసుకొస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్రంలోని బీజేపీ సర్కారు మాట ఇచ్చినట్టుగానే స్వామినాథన్ కమిటీ సిఫారులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల వ్యవసాయ ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచేలా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని పంటల ఎంఎస్‌పీని చట్టం బద్ధం చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు విత్తనాలు, ఎరువులు ఉచితంగా ఇచ్చి రాయితీలతో సాగు ప్రోత్సాహకాలు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే దేశ్యాప్తంగా 200 రైతు సంఘాలు ఐక్యంగా ఢిల్లీలో సమావేశమై ఉద్యమాలకు పిలుపునిచ్చారని, రాబోయే రోజుల్లో పోరుకు రైతాంగం సిద్ధంకావాలని కోరారు. సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ణ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు మిల్కూరి వాసుదేవరెడ్డి, ఎండి.గఫూర్ పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## గణపతి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కొత్త జయపాల్ రెడ్డి



**కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త** కాంగ్రెస్ నాయకులు, మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి ఆదివారం కరీంనగర్‌లో సుడిగాలి పర్యటన చేశారు. నగరంలోని సుమారు 30 గణేష్ మండపాలను సందర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, యూత్ సభ్యులను అభినందించి ప్రోత్సహించారు. గనరంలోని కమాన్, రాఘవేంద్ర నగర్, కాపువాడ, కోతతిరాంపూర్, బొమ్మకల్, రాంనగర్, చైతన్యపురి కాలనీ, విద్యానగర్, సప్తగిరి కాలనీ ఇలా సుమారు 30 మండపాలను సందర్శించారు. ఈ సంగర్భంగా వారికి నిర్వాహకులు ఘన స్వాగతం పలికి, కమిటీల ప్రతిఇనిధులు జయపాల్ రెడ్డిని పూలమాల, శాలువాలతో సన్మానించారు. కాంగ్రెస్ శ్రేణులు, మండలి సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

## సిఎస్‌సి ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు సంపూర్ణ ఆరోగ్య పరీక్ష క్యాంపు



**ఇల్లందకుంట, ప్రభాత వార్త:** ఇల్లందకుంట మండలం సీతంపేట గ్రామంలో సర్పంచ్ వెంకటస్వామి, ఎంపిటిసి తెడ్ల ఓదెలు భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో సిఎస్‌సి హెల్త్ కేర్ వారిచే నిర్మాణ కార్మికులకు సంపూర్ణ ఆరోగ్య పరీక్ష క్యాంప్‌ను ఎంపిపి నరిగొమ్ముల పావణి-వెంకటేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాట్లాడుతూ ఈ పరీక్షలు లేబర్ కార్డ్ ఉన్న భవన నిర్మాణ కార్మికులకు పూర్తిగా ఉచితంగా 50కి పైగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, భవన నిర్మాణ కార్మికులు గానీ ఇతర కార్మికులు లేబర్ కార్డ్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, కార్మికుడు పనిచేస్తున్నప్పుడు ఏదైనా ప్రమాదం జరిగినా, ప్రమాదం వల్ల మరణం సంభవించిన వారికి భీమా వర్తిస్తుందని, నిర్మాణ కార్మికుల పిల్లలకి భరోసాగా ఆడపిల్ల మొదటి ప్రసవానికి 30వేల రూపాయలు, కార్మికులు సహజ మరణానికి ఒక లక్ష 30 వేలు, ఏదైనా ప్రమాదం వల్ల మరణిస్తే 6 లక్షల ఇన్సూరెన్స్ లభిస్తుందని పేర్కొన్నారు. కార్మికులు పనిలో పడి వారి ఆరోగ్యం గురించి పట్టించుకోవడం లేదని, వారు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ ఆరోగ్య పరీక్షల ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు.

## చాకలి ఐలమ్మ ఉత్సవ కమిటీ రాష్ట్ర కో-కన్వీనర్‌గా సాయికృష్ణ



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 128వ జయంతి ఉత్సవాలు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించ తలపెట్టింది. ఉత్సవ కమిటీ రాష్ట్ర కో-కన్వీనర్‌గా హుజురాబాద్‌కు చెందిన నిమ్మటూరి సాయికృష్ణను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం నియామకం చేస్తూ ఉత_ర్వులు జారీ చేసింది. సాయికృష్ణ తెలంగాణ సాధన ఉద్యమంలో రజక సంఘాల పక్షాన చేసిన కృషి ఫలితంగా సాయికృష్ణను నియామకం చేసినట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర ్భంగా సాయికృష్ణ మాట్లాడుతూ ఉత్సవ కమిటీ కో-కన్వీనర్‌గా నియామకానికి కృషి చేసిన రాష్ట్ర ఎమ్మెల్సీలు, బస్వారాజు సారయ్య, పాడి కౌశిక్‌రెడ్డి, ఐలమ్మ ఉత్సవ కమిటీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్, వైస్ చైర్మన్ పెద్దపూరం కుమారస్వామికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఐలమ్మ 128 జయంతి వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తామని సాయికృష్ణ పేర్కొన్నారు. సాయికృష్ణ నియామకం పట్ల హుజురాబాద్ ప్రాంతానికి చెందిన రజక సంఘం నేతలు కొలిపాక శ్రీనివాస్, కొండపాక శ్రీనివాస్, దర్గుల రాకేష్, కొలిపాక సారయ్య, సందీప్‌లు హర్షం వ్యక్తం చేసారు.

# గ్రూప్-I ప్రిలిమ్స్ రద్దు చేసి నిరుద్యోగులతో ఆటలాడుతున్న ప్రభుత్వం

**- నిరుద్యోగ అభ్యర్థి ప్రభాతవార్తతో ఆవేదన చెందుతున్న వైనం**

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న వైనం మరోసారి బయట పడింది. ప్రణాళిక లేకుండా ఇష్టారీతిలో వ్యవహరించడం, పరీక్ష వాయిదా వేయడం, అభ్యర్థుల బయోమెట్రిక్ వివరాలు తీసుకోకపోవడం, హాల్‌టికెట్ నెంబర్ లేకుండా ఓఎంఆర్ షీట్ ఇవ్వడంపై పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించడంతో గ్రూప్ 1, ప్రిలిమ్స్‌ను కోర్టు రద్దు పరచడం కాగా గతంలో పరీక్ష పేపర్ లీక్ కారణంగా కూడా గ్రూప్ 1 పరీక్షను రద్దు అయిన విషయమం తెలిసిందే అంటూ చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన నిరుద్యోగ అభ్యర్థి శేషం హారిక ప్రభాతవార్తతో ఆరోపిస్తున్నారు. వీరు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కోచింగ్ సెంటర్లు లేకపోవడం, కుటుంబ సభ్యులను వదిలిపెట్టి సంవత్సరాల పాటు హైదరాబాద్‌లో కోచింగ్ తీసుకుంటూ ఉద్యోగం వస్తుందనే ఆశతో గంపెడాశతో ఎదిరిచూస్తున్న తమను ప్రభుత్వం పలు మార్లు మోసం చేస్తుందని వాపోతున్నారు. ఇప్పటి వరకు రెండు సార్లు గ్రూప్ 1, వాయిదా పడినప్పటికి మరో సారి ప్రిపేర్ అవుదామంటే మళ్ళీ ఎప్పుడు నోటిఫికేషన్ వస్తుందో, ఎప్పుడు పరీక్ష రాస్తామో తెలియని అయోమయ పరిస్థితి ఒక వైపు ఉండగా మరో వైపు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయితే ఇప్పట్లో ఇక గ్రూప్ 1, పరీక్ష నిర్వహించే అవకాశమే ఉండదని నిరుద్యోగ అభ్యర్థి హారిక అవేదన చెందుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం కచ్చితమైన నిర్ణయం తీసుకొని నిరుద్యోగ అభ్యర్థులందరికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



## ఎమ్మెల్యే సమక్షంలో పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరిక

**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన పలువురు కుల సంఘ నాయకులు చొప్పదండి ఎమ్మెల్యే రవి శంకర్ సమక్షంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు గ్రామానికి చెందిన కురుమ సంఘం అధ్యక్షులు దూడ గంగయ్య, నాయి బ్రాహ్మణ అధ్యక్షులు ముత్యాల పోచయ్య, సత్తన్న, సుర సంజీవ రెడ్డి, లింగారెడ్డి, కురుమ సంఘం నాయకులు దేవుని దేవయ్య, కుమ్మర సంఘం నాయకులు కంచర్ల సుధాకర్, పద్మశాలి నాయకులు కస్తూరి సత్యనారాయణ, వినోదం, లచ్చయ్యలు పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బెజ్జని చిన్న దుర్గయ్య, సీనియర్ నాయకులు కస్తూరి రాయసం, నేరెళ్ళ మల్లయ్య, నరేష్, రవి, రాజాబాబు, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి భీమా చెక్కు అందజేత

**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మండలం ముత్యంపేట గ్రామ పరిధిలోని కొండగట్టుకు చెందిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ముత్యం మల్లేశం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆయన కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ తరుపున నమోదు చేసిన ప్రమాద భీమా చెక్కును ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... పార్టీ కార్యకర్తలు అందరికి బిఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని, పార్టీ కార్యకర్తలే సంక్షేమానికై పార్టీ ఆధ్వర్యంలో ప్రమాద భీమా సౌకర్యం కల్పించిన ఏకైక పార్టీ బిఆర్ఎస్ మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మెట్టపల్లి సుదర్శన్, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, సర్పంచ్ తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సాగర రావు, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## మల్యాలలో వినాయక మండపాల వద్ద నాటక ప్రదర్శన

**మల్యాల, ప్రభాత వార్త:** వినాయక నవరాత్రోత్సవాల సందర్భంగా మల్యాల మండల కేంద్రంలో ప్రతిరోజు ప్రత్యేక పూజలు కుంకుమార్చనాలు, అన్నదానాల కార్యక్రమంలో పాటు రాత్రి సమయంలో అంతరించిపోతున్న పలు చరిత్రలపై నాటక ప్రదర్శనలను నిర్వహిస్తున్నారు. ఈ మేరకు భక్త మార్కండేయ నాటక మండలి ఆధ్వర్యంలో మల్యాల, జగిత్యాల, కొడిమ్యాల, పూడూరుకు చెందిన పలువురు కళాకారులతో కలిసి నాటక ప్రదర్శనాలను నిర్వహించారు. ఇందులో రావుల రవీందర్, భోగ పురుషోత్తం ఆధ్వర్యంలో మార్కండేయ చరిత్రపై ప్రధాన పాత్రధారులు పన్నాటి సంతోష్, భోగ రాధ కిషన్, కోకిల సుధాకర్, బండారి అశోక్, గుండేటి మోహన్, బోద్దుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్‌లో చేరిన బిజెపి నాయకులు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం లింగంపేట గ్రామానికి చెందిన బిజెపి మండల ఉపాధ్యక్షులు మధు, మాజీ సర్పంచ్ గాజుల సత్తయ్య ఆధ్వర్యంలో నాయకులు దేవరాజ్, కర్రె రవి, బొజ్జ వెంకటేష్, ఇందూరి రాజు, ఈగ ప్రతాప్, కర్రె రవి, అల్వాల ప్రసాద్, బండారి వెంకన్న, మడిపల్లి రవి, ఈగ రాకేష్, రవి, కరుణాకర్, సుంకి రాజు, నగునూరి సుధీర్, బుర్ర నరేష్‌లతోపాటు బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన సుమారు 30 మంది యువకులు ఆదివారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మి నర్సింహ రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. స్థానిక ఎంపిటిసి పెగ్గర్ల రమేష్ రావు నేతృత్వంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి లక్ష్మి నర్సింహ రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లక్ష్మి నర్సింహ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమాలను చూసి, ఇతర పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు తరలి రావడం అభినందనీయమని అన్నారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం ఇప్పటికే ఎంతో అభివృద్ధి చెందిందని, రాబోయే రోజుల్లోనూ బిఆర్ఎస్ పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకు వచ్చి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరం కలిసి కట్టుగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజేందర్, జలందర్, ప్రవీణ్, బోడపట్ల ప్రవీణ్, నగునూరి రాములు, బీరెల్లి నవీన్, సత్య రావు, తిరుపతి రావు, చందు, చిలువేరి రవి, ఎంజల భాస్కర్, కర్ల శ్రీనివాస్, అలువాల నర్సయ్య తదితరులున్నారు.

# బాధితులకు పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలో అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో బైక్ యాక్సిడెంట్‌కు గురైన తుంగాని రాకేష్‌తోపాటు వివిధ అనారోగ్య కారణాలతో బాధ పడుతున్న ఎస్‌డి.ఖాదర్ పాషా, పుప్పాల లింగమూర్తి, నిమ్మతి అరుణలను మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ ఆదివారం పరామర్శించారు. అదేవిధంగా ఇటీవల అనారోగ్యంతో మరణించిన బైరి చిన్న మల్లయ్య, మారుపాక రాజ మొగిలి, తాటి పాముల వెంకట య్యాల కుటుం బాలను కూడా పరామర్శించి, మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆమె వెంట వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు నూనె కుమార్, సర్పంచ్ తుంగాని సమ్మయ యాదవ్, ఉప సర్పంచ్ మద్దెల దివాకర్, సింగల్ విండో వైస్ చైర్మన్ పోతిపెద్ది రమణా రెడ్డి, మాజీ సింగల్ విండో వైస్ చైర్మన్ గట్టు రమేష్, నాయకులు నాంసాని సమ్మయ్య, భూపల్లి మొగిలి, మహిళా మండల అధ్యక్షురాలు పప్పు స్వరూప తదితరులున్నారు.



# లక్ష్మీ గణపతిని దర్శించిన హెచ్ఎంఎస్ నాయకులు తోట వేణు

**- 26వ డివిజన్ గణేష్ పూజలు**

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని పట్టణంలో గత వారం రోజులుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తి పూర్వకంగా జరుగుతున్నాయి. స్థానిక 26వ డివిజన్ మార్కండేయకాలనీలోని లక్ష్మి గణేష్ మిత్ర మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ పూజలలో హెచ్ఎంఎస్ కార్మి నాయకులు భగవంతుని ఆశీర్వాదం కోరారు. అనంతరంజరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా తోట వేణు మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతం లోని ప్రజలు గణేష్ ఉత్సవాలలో కుల మత బేధాలకతీతంగా పాల్గొని, ఆధ్యాత్మికతను వెల్లి విరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ పెద్దలు వంగ రఘుపతి, గోలి సతీష్, రాపల్లి సాంబమూర్తి, ముసుగుల రమణారెడ్డి, రంగు శ్రీనివాస్, ముచ్చర్ల ఐలయ్య, ఎన్.ప్రదీప్, సాంబయ్య, ఆడేపు రాజేశం, దేవేందర్, శ్రీధర్ తదితరులున్నారు.

# గణేషునికి పూజలు నిర్వహించిన చల్మెడ

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేషునికి బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ అభ్యర్థి చల్మెడ లక్ష్మి నర్సింహ రావు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. అలాగే నర్సింగాపూర్ గ్రామంలో కూడా గణేష్ మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపిపి బైరగోని లావణ్య రమేష్, గ్రామ సర్పంచ్‌లు దుమ్ము అంజయ్య, గంగాధర్, సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, నాయకులు రాఘవ రెడ్డి, మాడిశెట్టి ఆనందం, మారిటి మల్లిక్, బొప్ప వెంకన్న, బత్తుల కమలాకర్, లింగంపల్లి కరుణాకర్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

# కేంబ్రిడ్జి స్కూల్ ఆధ్వర్యంలో అన్నదానం

మానకొండూర్, ప్రభాతవార్త :

గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం మానకొండూర్ మండల కేంద్రంలో గ్లోవింగ్ స్టార్స్ యూత్(గాండ్లవీధి) ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణేష్ మండపం వద్ద కేంబ్రిడ్జి స్కూల్ ఆధ్యర్యంలో అన్నదానం కార్యక్రమం పాఠశాల కరస్పాండెట్, దుంపేటి అంజలిశ్రీనివాస్ నిర్వహించారు. ముందుగా గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు. గ్లోవింగ్‌స్టార్స్ యూత్ ఆధ్వర్యంలో పిల్లలకు ఆటలపోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేంబ్రిడ్జి స్కూల్ ఉపాధ్యాయులు, గ్లోవింగ్ స్టార్‌యూత్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.






# గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నదానం..

జమ్మికుంట, ప్రభాత వార్త:



గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలోని 4వ వార్డులో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాత వడ్లూరి సురేష్ - రమ్యలు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జమ్మికుంటలో వినాయక నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా శ్రీ బాలల గణపతి ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీలో నెలకొల్పిన వినాయక విగ్రహ మండపం వద్ద ప్రత్యేక పూజ, మహా అన్నదాన కార్యక్రమం మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో వారి కుమారుడు అభిరామ్‌రావు చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు. పూజరి రతన్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటి వారు మాట్లాడుతూ.... గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు భూపతి సంతోష్, వేపూరి నవీన్, సాగర్, ఋషి, దొంతుల జగదీశ్వర్, ఓల్లాల సతీష్, ఏ. రాజు, లక్ష్మినారాయణ చారి, రాకేష్, బొల్లబత్తుల రామన్న, ఎల్లయ్య, ఎలాగందుల శ్రీహరి లక్ష్మణ్, రాము, భూపాల్, శ్రీధర్, శివ, శ్రావణ్, బాచి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో ఘనంగా కుంకుమ పూజ

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వినాయక నవరాత్రుల సందర్భంగా వేద పండితులైన ఎల్లబాక ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో కుంకుమ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో తేల రాజమౌళి, ఆవాల రాజారెడ్డి, గుండా తిరుపతయ్య, శీలం శ్రీనివాస్, ఆకుల రాజేందర్, దాసరి రవీందర్, బుర్ర శివయ్య, మంతెన శ్రీమన్నారాయణ, బాదం రమేష్, కేతిపల్లి మాధవ రెడ్డి ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణపతి హోమం-సాామూహిక కుంకుమార్చన

గంభీరావుపేట, ప్రభాతవార్త:

వినాయక నవరాత్రోత్సవాలు పురస్కరించుకుని గంభీరావుపేట మండల కేంద్రంలోని రెడ్డి సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రెడ్డి సంఘ భవనంలో నెలకొల్పిన వినాయక మంటపంలో ఆదివారం గణపతి హోమం-సామూహిక కుంకుమార్చన ఘనంగా జరిగింది. ఉదయం గణపతి హోమం నిర్వహించిన అనంతరం పెద్ద ఎత్తున మహిళలు భక్తిశ్రద్ధలతో స్వామివారి సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్నారు. కుంకుమార్చన అనంతరం వినాయకునికి మంగళహారతులు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అన్నధాన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో రెడ్డి సేవా సంక్షేమ సంఘం నాయకులతో పాటు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## గ్రూప్ వన్ అభ్యర్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం, టిఎస్‌పిఎస్‌సి

గోదావరిఖని, ప్రభాతవార్త.



రాష్ట్ర ప్రభుత్వం, టిఎస్‌పిఎస్‌సిలు గ్రూప్ వన్ అభ్యర్థుల జీవితాలతో చెలగాటమాడు తున్నాయని, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ నినాదాల్లో ఒకటైన నియామకాలను సాకారం చేసేందుకు ఉద్దేశించిన విభాగాలలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషనర్ ముఖ్యమైందని, కానీ దాని పని తీరు నేడు నిరుద్యోగులను అంధకారంలోకి నెట్టివేసేలా, లీకేజీలు, ప్యాకేజీలతో లోపబాయిష్టంగా గ్రూప్ వన్ పోటీ పరీక్షల నిర్వహణలో విఫలమైందని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్, ఉపాధ్యక్షులు రేణికుంట్ల నరేంద్ర, కొమ్ము చందు యాదవ్, సిహెచ్. వివేకులు ప్రభుత్వ, కమిషన్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రూప్ వన్ పరీక్షకు అభ్యర్థుల బయో మెట్రిక్ తీసుకోలే దని, హాల్ టికెట్ నెంబర్ లేకుండా ఓఎంఆర్ షీట్ ఇచ్చారనే ప్రధాన ఆరోపణలతో అభ్యర్థులు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంను ఆశ్రయిం చగా, విచారణ అనంతరం పరీక్షను రద్దు చేస్తూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసిందని వారు తెలిపారు. పరీక్ష నిర్వహణలో విఫలం చెందిన టిఎస్‌పిఎస్‌సిని ప్రక్షాళన చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ వన్ అభ్యర్థులకు లక్ష రూపాయల నష్టపరిహారాన్ని ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్‌చేశారు. తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమీషన్, రాష్ట్ర ప్రభుత్వంపైన నిరుద్యోగులకు పూర్తిగా నమ్మకం పోయిందని, కాబట్టి యుపిఎస్‌సి గ్రూప్ వన్ పరీక్ష నిర్వహణను అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేపు జరుగబోయే అసెంబ్లీ ఎన్నికలలో కెసిఆర్ ప్రభుత్వం యొక్క పునాదులు నిరుద్యోగులు పెకిలిస్తారని వారు హెచ్చరించారు.

## ఘనంగా ఐఎన్‌టియుసి కోల్‌బెల్ట్ వర్కింగ్ కమిటీ సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని జనక్ భవన్‌లో ఐఎన్‌టియుసి కోల్‌బెల్ట్ ఏరియా వర్కింగ్ కమిటీ సమావేశం ఆదివారం జరిగింది. ముఖ్య అతిథులుగా ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, ఎన్టీపీసీ ఐఎన్‌టియుసి కార్మిక నాయకులు బాబర్ సలీం పాషా, ఏపి, టిఎస్ ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ ఆర్‌డి.చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య నేతలు మాట్లాడుతూ కార్మిక క్షేత్రం అయిన రామగుండంలో ఎట్టి పరిస్థితుల్లోకాంగ్రెస్ పార్టీ టికెట్ కార్మిక నాయకుడు జనక్ ప్రసాద్‌కు ఇవ్వాలని, కోల్‌బెల్ట్ వ్యాప్తంగా సింగరేణి కార్మికుల ఓట్ల ప్రభావం 12 అసెంబ్లీ, 4 పార్లమెంటరీ నియోజక వర్గాల్లో ఉంటుందని, గత ఎన్నికల్లో కోల్‌బెల్ట్ వ్యాప్తంగా 12 అసెంబ్లీ నియోజక వర్గాలకు గాను 7 అసెంబ్లీ స్థానాలను ఐఎన్‌టియుసి, సింగరేణి కార్మికుల వల్ల గెలిపించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ యువ నేత రాహుల్ గాంధీ కూడా ఐఎన్‌టియుసి ప్లీనరీ సమావేశంలో దేశంలో జరిగే అన్ని ఎన్నికల్లో సీట్ల కేటాయింపులో ఐఎన్‌టియుసికి సముచిత స్థానం ఉంటుందని వాగ్దానం చేశారని, ఐఎన్‌టి యుసి జాతీయ అధ్యక్షులు సంజీవ రెడ్డి ఆశీస్సులు కూడా ఉన్న జనక్ ప్రసాద్‌కురామగుండం నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించకపోతే కోల్‌బెల్ట్ వ్యాప్తంగా 12 నియోజక వర్గాలలో కాంగ్రెస్ పార్టీకి, ఐఎన్‌టియుసికి సహాయ నిరాకరణ చేస్తుందని తెలిపారు. యూనియన్ ఆర్జీ 1 ఉపాధ్యక్షులు సదానందం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింహారెడ్డి, గుమ్మడి కుమారస్వామి, ధర్మపురి, త్యాగరాజన్, కాంపల్లి సమ్మయ్య, జెట్టి శంకర్ రావు, పసునూటి రాజేందర్, కలవేన శ్యాం, వడ్డెపల్లి దాస్, రాంశెట్టి నరేందర్, వికాస్ కుమార్ యాదవ్, రవీందర్ రెడ్డి, దేవీ భూమయ్య, జోగా బుచ్చయ్య తదితరులున్నారు.

## మంత్రి కెటిఆర్ ఆశీర్వాదం తీసుకున్న ఎమ్మెల్యే కోరుకంటి

- రామగుండానికి మరో 50 కోట్లు మంజూరు చేయండి
- మంత్రిని కోరిన ఎమ్మెల్యే, సానుకూలంగా స్పందన

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం ఎమ్మెల్యే కోరు కంటి చందర్ తన జన్మదినం సందర్భంగా రాష్ట్ర మంత్రి కెటిఆర్ ఆశీస్సులు తీసుకున్నారు. ఆది వారం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హైదరాబాద్ ప్రగతి భవన్‌లో రాష్ట్ర మంత్రి కెటిఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా రామగుండం కార్పొరేషన్‌కు 50 కోట్లు విడుదల చేయాలని మంత్రిని ఎమ్మెల్యే కోరగా, వారు సానుకూలంగా స్పందించి, సోమవారం జీవో ఇస్తామని తెలపడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. అక్టోబర్ 1వ తేదీన రామగుండం నియోజకవర్గంకు మంత్రి కెటిఆర్ వస్తున్న సందర్భంగా ఐటి, ఇండస్ట్రీయల్ పార్కు, కుర్సి కమ్మి భూముల పట్టాల పంపిణీ మంజూరు, కార్పొరేషన్‌కు 100 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయాలని కోరడం జరిగిందని, మంత్రి కెటిఆర్ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.

## పోలు రాము ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



వినాయక నవరాత్రి ఉత్సవాలు మండలంలో ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు ఆదివారం మండలపాల్లో స్వామి వారికి భక్తులు ప్రత్యేకపూజలునిర్వహించారు.అనంతరం గణపతి మండపాల్లో అన్నదానం చేశారు.తిమ్మాపూర్ మండల కేంద్రంలో రచ్చబండ యువసేనా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద భారత జాగృతి నియోజకవర్గ కన్వీనర్ పోలు రాము ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమ నిర్వహించారు. పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేట్‌ను సబ్ రెవెన్యూ డివిజన్ కేంద్రంగా మార్చాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఎల్లారెడ్డిపేట్‌ను సబ్ రెవెన్యూ డివిజన్ కేంద్రంగా మార్చాలని కోరుతూ ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలో అఖిలపక్ష కమిటి సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎల్లారెడ్డిపేట రెవెన్యూ డివిజన్ సాధన కమిటి కన్వీనర్ ఒగ్గు బాలరాజు యాదవ్ పాల్గొన్నారు. సమావేశంలో గంభీరావుపేట మండల అఖిలపక్ష కమిటి కన్వీనర్‌గా యారపు రాజాబాబు, ప్రచార కార్యదర్శిగా దోమకొండ కృష్ణకాంత్ యాదవ్, ప్రణాళిక కమిటి సభ్యునిగా మంగలి చంద్రమౌళిలను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట సబ్ డివిజన్ కావడం మూలంగా ఈ ప్రాంత ప్రజలకు ఇబ్బందులు తీరుతాయన్నారు. సిరిసిల్ల జిల్లా కేంద్రానికి వెళ్లడం వల్ల ప్రజలకు వ్యయ ప్రయసాలు, దూర బారంతో పాటు సమయపాలన తగ్గుతుందన్నారు. ఎల్లారెడ్డిపేల రెవెన్యూ డివిజన్‌గా ప్రభుత్వం ప్రకటించేవరకు పోరాడుతామన్నారు. రెవెన్యూ సాధనకు అన్ని రాజకీయ పార్టీ నాయకులు, ప్రజాసంఘ,ఉద్యమ సంఘ నాయకులు, విద్యార్థులు మద్దతు ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో దోశల ఉపేందర్, భాస్కర్, రవీందర్, శేఖర్, సురేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త

## రామగుండం నియోజక వర్గ ప్రజలను సుఖ సంతోషాలతో ఉండేలా దీవించాలి

- 49వ డివిజన్‌లో వినాయక మండపాలను దర్శించుకున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం నియోజక వర్గ ప్రజలను సుఖ సంతోషాలు, అష్ట ఐశ్వర్యాలతో ఉండేలా దీవించాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ గణనాథున్ని వేడుకున్నారు. రామగుండం కార్పొరేషన్ 49వ డివిజన్‌లో వినాయక మండపాలను ఆదివారం ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ కార్పొరేటర్ సనా ఫర్హద్దీన్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు నెలకొల్పుతూ భక్తి భావాన్ని పెంపొందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. రామగుండం నుంచి తనకు ఒకసారి ప్రజలకు అవకాశం ఇచ్చేలా తనకు దీవెనలు అందించాలని వేడుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, డివిజన్ నివాసులు తదితరులున్నారు.

## బిసి, ఓబిసి ముస్లిం మహిళలకు రిజర్వేషన్ కల్పించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లులో బిసి, ఓబిసి ముస్లిం మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ వద్ద గల డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల అలంకరణ చేసిన అనంతరం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లు ఆహ్వానించదగినదని, కానీ 50శాతానికి పైబడిన మహిళల జనాభా శాతమే ఈ బిల్లుకు ప్రతిపాదిక అయినప్పుడు సమాజంలో ఉన్నటువంటి అన్ని కులాలకు ముఖ్యంగా బిసి, ఓబిసి ముస్లిం కులాలకు కూడా రిజర్వేషన్ కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. మహిళల సాధికారత కోసం ప్రవేశ పెట్టిన ఈ బిల్లులో అన్ని వర్గాల మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని, అదేవిధంగా 2023లో జరిగే ఎన్నికలతోటే దీన్ని అమలు చేయాలని తెలంగాణ లేబర్ పార్టీ తరుపున ఆయన డిమాండ్ చేశారు. కార్య-క్రమంలో నాయకులు అల్లెపు తిరుపతి, అఖిల్ వర్మ, చెరుకు పైడి, భాజా వెంకటేష్, కన్నం భాను చందర్, జక్కం కవిత, పొన్నం రజిత, నూనె కనకలక్ష్మి, అరకోటి పద్మ, పెండ్లి కుమారి, రాధామ్మ, చాముండేశ్వరి, కొమురమ్మ, కమలమ్మ, దాదాపు 50 మంది నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పందివాగుపై హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలి

**- ఆర్నకొండ మల్యాల రోడ్డు రెండు వరసలుగా విస్తరించాలి**

**- చొప్పదండి ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి**



చొప్పదండి ప్రభాతవార్త:

ఆర్నకొండ మల్యాల రోడ్డుపై రాగంపేట వ ద్ద పందివాగుపై ఉన్న కాజ్‌వే తరుచూ మునుగుతూ ప్రయణాలకు ఇబ్బంది కలిగిస్తుందని ఒక్కోసారి వారంలో మూడు రోజులు మనుగుతుందని పందివాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించి ఆర్నకొండ మల్యాల రోడ్డు రెండు వరసలుగా విస్తరించాలని రాగంపేట ఎంపిటిసి సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి ఆద్వర్యంలో రాగంపేట గ్రామస్తులు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు, ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు బోయినిపల్లి వినోద్‌కుమార్, ఎంపి బండి సంజయ్‌కుమార్, ఎమ్మెల్యేసుంకె రిశంకర్‌లకు పోస్టుకార్డుల ద్వారా వినతి పత్రాలు పోస్టు చేశారు. ఈ సందర్భంగా బిజేపి కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు స్థానిక ఎంపిటిసి సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రహదారికి కిలోమీటర్ దూరంలో ఉన్న వాగుపై నిత్యం రాకపోకలు స్థంబించడం విషదకరమని ప్రపం చంలో మూడవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగిన భారతదేశంలో జిల్లా కేంద్రం నుండి కరీంనగర్‌కు 20 కిలోమీటర్ల దూరంలో, ఆకాశంలో మబ్బులు కనబడితే రాకపోకలు స్థంబించి పోతాయని బంగారుతెలంగాణలో ప్రజలు కంగారుపడే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దేశాయిపేట, తిరుమలపూర్ ఎంపిటిసిలు కుకట్ల తిరుపతి, మోడి రవీందర్, జాతీయ ఉత్తమ రైతు మావురం మల్లికార్జున్ రెడ్డి, బొన గిరి శ్రీనివాస్, ముంజాల అశోక్, సింగసాని కన కయ్య, నరేష్, రవి, చీకట్ల సంతోష్, బసరవేని తిరుపతి, సిరవేని సంతోష్, దీకొండ రాజు, రాచకొండ కిష్టయ్య, పోచమల్లు, నీలం లచ్చయ్య, యామ సతీష్, గంగయ్య, ఐతరవేని సంపత్, లింగయ్య, తీగల మల్లేశం, మామిడి గంగయ్య, కిష్టయ్య, రామడుగు రాజయ్య, సింగాసాని నర్సయ్య, లచ్చయ్య, పోచయ్య, రాజ్‌కుమార్, గజ్జెల లక్ష్మణ్, తదితరులు పాల్గోన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

**- టిపిసిసి అధికార ప్రతినిధి, చొప్పదండి నియోజక వర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం**

గంగాధర ప్రభాతవార్త:



మండల పరిదిలోని బూర్గుపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ మండల అద్యక్షులు అస్తపురం తిరుపతి, బూర్గుపల్లి గంగాధర గ్రామాలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరగా గంగాధర మండలంలోని మదురనగర్‌లో కండువాలు కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ప్రజా కంటక ప్రభుత్వం పోయి ప్రజా పాలక కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుందని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కొంతమంది చేతిలోనే అధికారం కొనసాగుతుందని ఎమ్మెల్యే అనుచరులు వారికే సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. చొప్పదండి నియోజక వర్గంలో దళితబందు పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతోని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల ఆర్థిక సహాయం ఇల్లు లేని నిరుపేదలు ఇండ్లు నిర్మించుకోవడానికి ముగ్గు పోసిన రోజే ఆరు లక్షలు రూపాయాలు ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు పురమల్ల మనోహర్, బొమ్మరవేణి తిరుపతి, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు దుబ్బాసి బుచ్చయ్య, కిసాన్ సెల్ అద్యక్షులు బుర్గ గంగన్న, దూలం వీరేశం, బట్టు లక్ష్మి, నారాయణ, పంజాల శ్రీనివాస్, గంగాధర సుదర్శన్, తోట కరుణాకర్, రాజేశం, దూలం శ్రీనివాస్, మంత్రి మహేందర్, శ్రీదర్, షాదుల్ల, మహేష్, మల్లేశం, కుమార్, తదితరులు పాల్గోన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

గంగాధర ప్రభాతవార్త:



గ్రామాలలో ప్రతి ఒక్కరు పరిశుభ్రత పచ్చదనం పాటించాలని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని బూర్గుపల్లి గ్రామంలో స్వచ్ఛ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే రోడ్లను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గోన్నారు.

## సేవా పథకం దినోత్సవం

చొప్పదండి ప్రభాతవార్త:



మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం దినోత్సవం కళాశాల ప్రిన్సిపాల్ ఎ. శరత్‌బాబు అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ యూనిట్ బాద్యులు, తెలుగు ఉపన్యాసకురాలు కె. సబితరాణి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎ. శరత్ బాబు విద్యార్థులయందు దేశసేవ, క్రమశిక్షణపై అవగాహన కల్పిం చారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ సబితరాణి గురించి విద్యా ర్థులకు వివరిం చారు. ఈ కార్యక్రమంలో ఉపన్యాసకులు ఎ. లక్ష్మణ్‌కుమార్, ఎల్. కనుక య్య, ఎన్ఎస్ఎస్‌పై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ తమ ఆట పాటలతో ఆలరించారు. ఈ కార్యక్రమంలో ఉపన్యా సకులు ఎ. శ్రీనివాస్, డి. రాజశేఖర్, డి. మనోహరస్వామి, ఎ. ఐలయ్య, టి భరణి, జే. రాజేందర్ రెడ్డి, ఎల్. శ్రీనివాస్, కొండయ్య, రాజేశం, కె. రాజమౌళి, కార్యాలయ సిబ్బంది పాల్గోన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం..

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

కరీంనగర్‌లోని గంజ్ హైస్కూల్లో 1973లో పదవ తరగతి పూర్వ విద్యార్థులు మండలంలోని వాగేశ్వరీ ఇంజనీరింగ్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. చిన్న పిల్లలుగా వెళ్లిన వారు.. మనవళ్ళు, మనవరాళ్ళను ఎత్తుకొని రావడం ఒకరినొకర గుర్తుపట్టకపోవడం కనిపించింది. చాలా మంది పూర్వ విద్యార్థులు ఉన్నత ఉదోగ్యఆలు చేసి రిటైర్మెంటైయ్యారు. కుటుంబ సభ్యులతో రోజంతా ఆటాపాటలతో ఆనందంగా గడిపారు. గంజ్ పాఠశాల అభివృద్దికి తామంతా కృషీ చేస్తామని చెప్పారు. యాభై ఏండ్ల తర్వాత కలుసుకోవడం చాలానందంగా ఉందన్నారు. మరణించిన తోటీ స్నేహితులు, ఆనాటి ఉపాద్యాయులు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం ఉపాద్యాయులకు సన్మానం చేశారు. ఉపాద్యాయులు వెంకిరెడ్డి, సత్యనారాయణ, రాజేశం, రావఫ్, పూర్వ విద్యా ర్థులు చంద్రమౌళి, అంజయ్య విశ్వనాథ్, అంజయ్య యాదవ్ పాల్గొ న్నారు.



# చొప్పదండి వార్త



## ఎల్వోసి అందజేత

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన నాంపెల్లి జగదాంబ అనారోగ్యంతో బాదపడుతుండగా సిఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం నుంచి లక్ష ఇరువై ఐదు వేల రూపాయల ఎల్వోసి మంజూరుకాగా, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ వారి కుటుంబ సభ్యులకు ఎల్వోసిని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబందు సభ్యులు మచ్చ రమేష్, బిఆర్ఎస్ నాయకులు పూసాల మహేష్, అమరగొండ రాజేశం, యశోద రాజయ్య, చోటు, జనుప శేఖర్, దొంత శ్రీదర్, తదితరులు పాల్గోన్నారు.

## నూతన కమిటి ఎన్నిక

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిదిలోని రెవెల్లి గ్రామంలో అంబేద్కర్ సంఘం నూతన కమిటిని సభ్యులను ఎన్నుకున్నారు. ఈ మేరకు అద్యక్ష లుగా కొత్తూరి బాబు, ఉపాధ్యాక్షులుగా కొత్తూరి అనిల్, నల్లాల లింగయ్య, ప్రదాన కార్యదర్శి ఇరుగురాల అంజయ్య, సహాయక కార్యదర్శి గజ్జెల తిరుపతి, కోశాధికారిగా కొత్తూరి భూమయ్య, సలహాదారుడుగా తడగొండ కొమురయ్య, సభ్యులుగా కుంటాల సాగర్, కొమ్ము అంజయ్య, పల్లపు మహేష్, గట్టు నరేందర్, కొత్తూరి శ్యాసుందర్, తడగొండ మల్లయ్యలను ఎన్నుకున్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని పెద్దకుర్మపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్దే ద్యేయంగా పనిచేస్తున్నానని అన్నారు. గతంలో స్థానికేతరులు ఎమ్మెల్యేలుగా గెలిచి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేకపోయారని అన్నారు. ఎన్నికల ముందు వచ్చి తర్వాత వెళ్లిపోయే నాయకులకు ఈ ప్రాంతం మీద మమకారం ఉండదని అన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను అందజేస్తున్నానని అన్నారు. అందరికి అందుబాటులో ఉంటూ ఏ ఆపద వచ్చిన నేను అండగా నిలుస్తానని అన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గణనాథునికి 108 నైవేద్యాలతో ప్రత్యేక పూజలు

**కాగజ్‌నగర్ టౌన్, (ప్రభాతవార్త) :**
కాగజ్‌నగర్ పట్టణంలోని ఇందిరా మార్కెట్‌లో గల వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠాపించిన గణనాథుని వద్ద ఆదివారం 108 రకాల ప్రసాదాలతో నైవేద్యాన్ని సమర్పించారు. మహిళలు తీసుకువచ్చిన ప్రసాదాలను ప్రత్యేక అలంకరణ రూపంలో ఉంచి గణనాథునికి నైవేద్యంగా సమర్పించారు. ఈ సందర్భంగా కాగజ్‌నగర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గరెపల్లి గోపాల్ మాట్లాడుతూ వినాయక నవరాత్రుల్లో భాగంగా ఆదివారం మహిళలు తీసుకువచ్చిన 108 రకాల ప్రసాదాలతో నైవేద్యాన్ని ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. అనంతరం నవరాత్రుల్లో భాగంగా ప్రతీరోజు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దీనిలో భాగంగానే ఈరోజు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించామని ఇవే కాకుండా ప్రతీరోజు సాయంకాలం పలు వినోద కార్యక్రమాలు సైతం



నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, మహిళా సంఘం సభ్యులు, యువజన సంఘం సభ్యులు, బాలల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం

### ...జిల్లా కార్యదర్శి నాందేవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాల్

**కాగజ్‌నగర్, (ప్రభాతవార్త) :**
కాగజ్‌నగర్ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆదివారం భాజపా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ నూతన జిల్లా నాయకులను నియమించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ కుమ్రం భీం జిల్లా కార్యదర్శిగా ఆదే నాందేవ్, జిల్లా కార్యవర్గ సభ్యుడిగా గౌత్రే గోపాల్‌ను నియమించి నియామక పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. తమపై నమ్మకంతో జిల్లా కార్యదర్శి, జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమించడం పట్ల ఆదే నాందేవ్, గౌత్రే గోపాల్‌లు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో కుమ్రం భీం జిల్లాలో పార్టీ బలోపేతానికి తమవంతు కృషిచేస్తామని నియామకానికి సహకరించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో



కుమ్రం భీం జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, జిల్లా అధికార ప్రతినిధి లెండుగురె శ్యామ్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు, సిర్పూర్ మండల ఇంచార్జి ముత్తు అశోక్‌కుమార్, సీనియర్ నాయకులు టాగూర్ విజయ్‌సింగ్, దిలీప్, లెండుగురె గోపి, ఆదె లక్ష్మణ్, లెండుగురె శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆపద సమయంలో అండగా ఉంటా

### ... సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు

**కాగజ్‌నగర్ , (ప్రభాతవార్త) :**



సిర్పూర్ నియోజకవర్గ ప్రజలకు ఆపద సమయంలో అంగడా ఉంటానని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప భరోసా కల్పించారు. ఆదివారం పెంచికల్‌పేట్ మండలంలోని ఎల్లూర్ గ్రామానికి చెందిన రైతు పెంటయ్య గుండె జబ్బుతో బా ద ప డు తు న్నా హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రికి వెళ్లి డాక్టర్లను సంప్రదించగా బెడ్స్ ఖాళీగా లేవని చెప్పడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప స్వయంగా ఆసుపత్రికి వెళ్లి డాక్టర్‌తో మాట్లాడి బెడ్ ఇప్పించారు. పెంటయ్యకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిర్పూర్ నియోజకవర్గ ప్రజలకు ఎళ్లప్పుడు అందుబాటులో ఉంటూ ఆపద సమయంలో ఆదుకుంటానని, ఆపద వస్తే తమను సమచారం అందించాలని అన్నారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## నేరాల నియంత్రణకే కార్డన్ సెర్చ్

### .. ఈస్‌గాం ఎస్ఐ రామన్ కుమార్

**కాగజ్‌నగర్ రూరల్, (ప్రభాతవార్త) :**



శాంతి భద్రతల పరిరక్షణకే కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు ఈస్‌గాం ఎస్ఐ రామన్‌కుమార్ అన్నారు. కుమ్రం భీం జిల్లా ఎస్పి సురేష్‌కుమార్, కాగజ్‌నగర్ డీఎస్పి కరుణాకర్ ఆదేశాల మేరకు కాగజ్‌నగర్ మండలంలోని అన్‌కోడ గ్రామంలో ఆదివారం కార్డన్ సెర్చ్ నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటా తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఎస్ఐ రామన్‌కుమార్ మాట్లాడుతూ ప్రజల భద్రతే పోలీసుల ధ్యేయమని అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయక మండలి సభ్యులు పలు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలన్నారు. సైబర్ నేరాలు, డయల్ 100, సీఈఐఆర్ పోర్టల్, ట్రాఫిక్ నియమాలు తదితర వాటిపై అవగాహన కల్పించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, నిషేధిత గంజాయి,గుట్కా,మట్కా, గుడుంబా వంటి వాటిని ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో ఎవరైనా అనుమాన్పదంగా తిరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ఎరువుల అధిక ధరలకు అమ్ముతున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి

**ఆసిఫాబాద్ రూరల్, (ప్రభాతవార్త) :**



జిల్లాలో ఎరువులకు కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు అమ్ముతున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని సీపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీఐ జిల్లా కమిటి సభ్యులు దినకర్ మాట్లాడారు. జిల్లాలో పత్తికి ఇతరత్రా పంటలకు కావలిసిన ఎరువులను రైతులు కొనుగోలు కోసం జిల్లాలో వ్యాపారస్థుల దగ్గరికి వెళ్తే జిల్లాలో వ్యాపారస్థులు ఎరువులను కృత్రిమ కొరత సృష్టించి రైతులకు అధిక ధరలకు అమ్మి రైతులను ఆర్థికంగా దోపిడి చేస్తున్నారని ఆరోపించారు. జిల్లాలో వ్యవసాయ అధికారులు ఏదైనా ఫిర్యాదు అందితే తప్ప తనిఖీలు చెప్పటం లేదని, అధికారుల రైతుల పక్షంగా ఉండాలి కాని పరోక్షంగా వ్యాపారస్థులకు సహకరిస్తున్నట్లుగా ఉందని విమర్శించారు. ఈ నేపథ్యంలో జిల్లా వ్యవసాయ శాఖ యంత్రాంగం తనిఖీలు చేపట్టి వ్యాపారస్థులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కమిటి సభ్యులు గొడిసెల కార్తిక్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## పార్వతి తనయుడికి ప్రత్యేక పూజలు

**ఆసిఫాబాద్ రూరల్, (ప్రభాతవార్త) :**



పార్వతి తనయుడు వినాయకుడికి భక్తులు నిత్యం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవంలో భాగంగా ఏడవ రోజు అయిన ఆదివారం పట్టణంలోని పలు గణేష్ మండలి వద్ద భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలు, సామూహిక వ్రతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొన్ని గణేష్ మండలి నిర్వాహకులు గణేశుని నిమజ్జనం చేశారు. పొట్టి శ్రీరాములు చౌక్‌లో ఏర్పాటు చేసిన గణేష్ మండలితో పాటు టీఆర్ నగర్ , కేశనాథ్ ఆలయం వద్ద భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విధంగా పట్టణంలోని సాయిని వాడలో ఏర్పాటుచేసిన శివసాయి గణేష్ మండలి వద్ద లంబోదరని వివిధ కూరగాయలు, పువ్వులతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పార్వతీపుత్రుడికి ప్రత్యేక పూజలు

**చిట్యాలరూరల్, సెప్టెంబర్ 24, (ప్రభాతవార్త)**



గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని హైవే 9 కాలనీవాసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలోని విఘ్నేశ్వరుడిని ఉత్సవ కమిటీ సభ్యుడు చిట్టిపోలు శ్రీకాంత్ సాహితి, రవికాంత్ ప్రతిభ, నారాయణ నర్మద దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజల విఘ్నాలు తొలగి ప్రతి కుటుంబం సిరిసంపదలతో తులతూగాలని కోరుకున్నారు. ఈకార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చెరుకు రామలింగం, రైబస అధ్యక్షుడు భీమిడి చిన్నవెంకట్ రెడ్డి, కమిటీ సభ్యులు మాయిని విక్రమ్, చెరుకు సాయి, బొడిగె శివ, బొడిగె తరుణ్, బొడిగె సాయికుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ బుద్ధవనాన్ని సందర్శించిన పూనా బౌద్ధులు

**నాగార్జునసాగర్, సెప్టెంబర్ 24, (ప్రభాతవార్త):**
ప్రపంచపర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ బుద్ధ వనాన్ని ఆదివారం మహారాష్ట్ర పునకు చెందిన బౌద్ధులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు బుద్ధవనాన్ని, నాగార్జున కొండను సందర్శించి ఎంతో విశిష్టమైన ఈ ప్రాంతం తమకు అహ్లాదాన్ని, ఆనందాన్ని అందించిందని వారు అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.



## పార్టీ గెలుపుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి - ఎమ్మెల్యే, జడ్పీ ఛైర్మన్

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 24 (ప్రభాతవార్త)**
వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని జిఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన జిల్లా జడ్పీ ఛైర్మన్ బండ నరేందర్ రెడ్డితో కలిసి హాజరయి మాట్లాడారు.మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని, కార్యకర్తలు ప్రతి గడపకు వెళ్ళి అభివృద్ధి , సంక్షేమం గురించి వివరించాలన్నారు. విపక్షాలు ఎన్ని అవరోధాలు సృష్టించినా సరుదే మళ్ళీ సర్కారని పేర్కొన్నారు.ఎల్లప్పుడూ ప్రజల వెంటే ఉంటున్నామని వారే తమ బలం, బలగం అని అన్నారు.ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.



# ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మహిళా బిల్లు దిష్టిబొమ్మ దహనం

సైదాపూర్, ప్రభాత వార్త:
సైదాపూర్ మండల కేంద్రంలో పాత బస్టాండ్ సమీపంలో ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు బొమ్మను మండల కేంద్రంలో పార్టీ నాయకులు దగ్ధం చేశారు. వారు మాట్లాడుతూ... 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును అగ్రకుల మహిళా రిజర్వేషన్ బిల్లుగా అభివర్ణించారు. దొరసానులు, పటేలమ్మలు బిల్లు ద్వారా పార్లమెంటు అసెంబ్లీలోకి వెళ్తారని, అణగారిన వర్గాల మహిళలకు పూర్తిగా అన్యాయం జరుగుతుందని అన్నారు. బిసి, ఎస్సి, ఎస్టి, మైనార్టీ మహిళలకు 90 శాతం ఉప కోట కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రతిపాదిక అభ్యర్థి తాళ్ళ నరేష్, టిఎమ్ఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇల్లందుల సుధాకర్, తెలంగాణ ఆదివాసి సంఘం నాయకులు గుర్రం మల్లయ్య, ధర్మ సమాజ్ పార్టీ సైదాపూర్ మండలం



ప్రచార కమిటి అధ్యక్షులు తిప్పారపు రమేష్, మొలుగూరి భూపతి, మౌనిక, రాజేందర్, శ్యామ్, రాజ్ కుమార్, ఆకాష్, విశాల్, పవన్, బాబు, శ్రీకాంత్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి వారి ఆధ్వర్యంలో కాచాపూర్‌లో ఉచిత మధుమేహ పరీక్షలు

జూలపల్లి,ప్రభాతవార్త :
లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి వారి ఆధ్వర్యంలో 88వ డయబెటిక్ టెస్టింగ్ క్యాంపుని కాచాపూర్ లో ఆదివారం రోజున ఉదయం 7.30 గంటల నుండి 9.00 గంటల వరకు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపులో 104 మందికి షుగర్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపులో లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి అధ్యక్షులు లయన్ సాధుల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ డయబెటీస్ ప్రపంచంలో వేగంగా విస్తరిస్తుందని డయబెటీస్ అవగాహనా లేక చాలా మంది వారిలో డయబెటీస్ ఉందన్న విషయం కూడా తెలియకుండా జీవిస్తున్నారని ఈ సందర్భంగా లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రపంచవ్యాప్తంగా డయబెటీస్ పై యుద్ధాన్ని ప్రకటించి ఉచితంగా డయబెటీస్ టెస్ట్ లను చేస్తూ అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో ప్రతి రోజు క్యాంపులను నిర్వహిస్తు ప్రజల్లో డయబెటీస్ పై అవగాహనా కల్పిస్తూ తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిస్తున్నామని తెలిపారు. ఈ వ్యాధిని అరికట్టడానికి 82 క్యాంపుల ద్వారా



6978 మందికి ఇప్పటివరకు ఉచిత పరీక్షలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి సెక్రటరీ లయన్ వేల్పుల రమేష్,ఉపాధ్యక్షులు లయన్ మీసాల సత్యనారాయణ,లయన్ మట్ట రాంరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలు పదేపదే మోసం చేస్తున్న బిఆర్ఎస్ సర్కార్

## మాజీ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే చింతకుంట

ఎలిగేడు,ప్రభాతవార్త :
నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజలను పదేపదే మోసం చేస్తూ మళ్లీ అధికారంలోకి రావడానికి టిఆర్ఎస్ పార్టీ జిమ్మిక్కులు చేస్తుందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే టిపిసిసి ఉపాధ్యక్షుడు చింతకుంట విజయరమణారావు అన్నారు. ఆదివారం ఎలిగేడు మండల నర్సాపూర్ గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ పల్లె పల్లెకు విజ్జి అన్న అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ హైదరాబాద్‌లో నిర్వహించిన విజయభేరి బహిరంగ సభలో తెలంగాణ తల్లి సోనియా గాంధీ ఇచ్చిన పథకాలను గడపగడపకు వివరించారు.మహాలక్ష్మీ పథకం రైతు భరోసా పథకం గృహలక్ష్మీ పథకము ద్వారా ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇందిరమ్మ ఇండ్ల పథకం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎస్సీలకు ఆరు లక్షల మంజూరు చేసి ఇంటి స్థలాన్ని అందిస్తామన్నారు. ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా పథకం ద్వారా పదిలక్షల వరకు బీమా సౌకర్యం



కల్పిస్తుందన్నారు. టిఆర్ఎస్,బిజెపి పార్టీలు కుమ్మక్కై నిత్యవసర సరుకులు పెంచి పేదల కడుపులు కొడుతున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి,మాజీ ఉపసర్పంచి వల్లెల్ల వెంకటేష్,సుధాకర్‌రెడ్డి,రాపోలు శ్రీనివాస్,రవీందర్,అమ్ముల శ్రీనివాస్,రాజు,అమ్ముల రాయమల్లు,ఎండి రఫీ,రియాజులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# మల్యాలలో కుంకుమ పూజ

చందుర్తి, ప్రభాతవార్త.
చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఆదివారం రోజున కుంకుమ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు కుంకుమ పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, శ్రీ వెంకటేశ్వర యూత్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మిగతా గ్రామాల్లో కూడా వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు.



# మానవత్వం చాటుకున్న నల్ల

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఆపద ఎక్కడ ఉంటే అక్కడ వాలిపోయి బాధితుల కష్టాన్ని తన కష్టంగా భావించి మానవత్వాన్ని చాటుకుంటున్న నల్ల ఫౌండేషన్ చైర్మన్ నల్ల మనోహర్‌రెడ్డి ఆదివారం మరోసారి మానవత్వాన్ని చాటుకున్నాడు. ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామానికి చెందిన ఇరుగురాళ్ల మహేష్‌కు మెదడులో రక్తం గడ్డకట్టి ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నాడు. నిరుపేద కుటుంబం చికిత్సకు డబ్బులు లేకపోవడంతో తన అనుచరుల ద్వారా సమాచారం తెలుసుకొని కరీంనగర్‌లోని హరిని ఆసుపత్రిలో వైద్యం చేయించి వైద్యానికి అయిన 70 వేల ను తానే భరించి ఆ కుటుంబానికి ఆసరాగా నిలిచారు. బాధిత కుటుంబం నల్ల మనోహర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎలాబోతారంలో శ్రమదానం



సైదాపూర్, ప్రభాత వార్త:
వె - సైదాపూర్ మండలంలోని ఎలాబోతారం గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మ్యాకల శిరీష ముకుంద రెడ్డి ఆధ్వర్యంలో ఎలాబోతారం బస్టాండ్ సమీపంలో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రతి పౌరుడు స్వచ్ఛందంగా పరిసర పరిశుభ్రత కోసం పాటుపాడాలని అన్నారు. పరిసర ప్రాంతాలు బాగుంటే మనం బాగుంటామని, మనం బాగుంటే మన ఊరు బాగుంటుందని అన్నారు. కనీసం వారానికి రెండు గంటలైన గ్రామంలో స్వచ్ఛందంగా పరిసరాల పరిశుభ్రత కోసం, పచ్చదనం పెంపొందించడం కోసం గ్రామంలోని ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఎండి. చాంద్ పాషా, ఉప సర్పంచ్ భాషవేణి రవీందర్, కార్యదర్శి జైరాజ్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వినాయక మండపంలో ప్రత్యేక పూజలు

జూలపల్లి,ప్రభాతవార్త :



బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు,ఈ మేరకు ఆదివారం రోజున జూలపల్లి మండలంలో కాచాపూర్,వాడ్కాపూర్,అబ్బాపూర్,పెద్దాపూర్,పలు గ్రామాల్లో వినాయక విగ్రహ మండపాలలో ప్రత్యేక పూజలు చేసిన జిల్లా మత్స్య సహకార సంఘ అధ్యక్షులు కొలిపాక నరసయ్య,పెద్దపల్లి జిల్లా కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్,కొలిపాక చిరంజీవితో పాటు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. వారి వెంట డైరెక్టర్ కనకట్ల స్వామి,జెట్టి సతీష్,చొప్పరి రవి, రాజయ్య,అంతయ్య,సాగర్,గట్టయ్య,సంపత్,ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టి దందాను అడ్డుకున్న బిఎస్పి నాయకులు



ఎలిగేడు,ప్రభాతవార్త :
ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలో బోడగుట్ట నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్న జెసిబి టిప్పర్లను శనివారం రాత్రి పెద్దపల్లి బిఎస్పి నియోజకవర్గ ఇన్చార్జి దాసరి ఉష తన కార్యకర్తలతో అడ్డుకొని అధికారులకు సమాచారం ఇవ్వడంతో జూలపల్లి పోలీసులు జెసిబిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# మేము సేవలు చేసాం అభివృద్ధి చేసి చూపెట్టాం

## జడ్పీ చైర్మన్ పుట్ట మధు

మంథని - ప్రభాతవార్త

మంథని నియోజకవర్గ ప్రజలకు తమ తల్లి పేరుతో ఏర్పాటు చేసి ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని అదేవిధంగా మంథని ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపెట్టామని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. ఆదివారం మంథని పట్టణంలోని ఎస్ఎల్బి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మీసేవా మా అదృష్టం కార్య క్రమంలో మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గాన్ని అనేక సంవత్సరాలు ఒకే కుటుంబం పాలించటంతో అభివృద్ధి జరుగలేదన్నారు. ఏనాడు ప్రజల గురించి ఆలోచించని కాంగ్రెస్ నాయులు ఎన్నికలు వస్తున్నాయంటే ప్రజలపైన కపట ప్రేమ కురిపిస్తున్నారని పేదలకు ఇండ్లు,భూములు, రుణాలు ఇచ్చామని చెపుతున్నారని ఇవి ఇస్తే ఇప్పుడు ఇండ్లులేని వారు ఎందుకు ఉన్నారని ఆయన అన్నారు. నియోజకవర్గం ప్రజలకు ఏమి చేయని వారు ఓట్లకు వస్తే ప్రజలు నిలదీయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పెన్షన్ పెంచుతామని ప్రకటనలు చేస్తున్నారని వారు అధికారంలో ఉన్న సమయంలో కేవలం రూ.200మాత్రమే పెన్షన్ ఇచ్చారని ఆయన అన్నారు. ప్రస్తుతం బిఆర్ఎస్ ప్రభుత్వం రూ.2016పెన్షన్ ఇస్తుందన్నారు. తనకు ఒకసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే అనేక రంగాల్లో అభివృద్ధి చేసి చూపెట్టామని ఆయన అన్నారు. తనకు మరోసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని ఆయన కోరారు. తనపైన చేస్తున్న ఆరోపణలు ఏ ఒక్కటి నిరూపించలేదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకం, దళితబంధు, బిసి బంధు, మైనార్టీ బంధు పథకం అందించే విధంగా చూస్తామన్నారు. తనను ఎమ్మెల్యేగా చేస్తే మీ బిడ్డల భవిష్యత్తు భాధ్యత తాను తీసుకుంటానన్నారు. ఓటు వేసే ముందు ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, నాయకులు శంకర్‌లాల్ పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరిలో ప్రశ్నించే తత్వం ఉండాలి

మంథని రూరల్ - ప్రభాతవార్త

ప్రజల సమస్యలపైన ప్రజాప్రతినిధులను, అధికారులను ప్రశ్నించే తత్వం ప్రతి ఒక్కరిలో రావాలి అప్పుడే సమాజం బాగుపడుతుందని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. ఆదివారం మండలంలోని గోపాల్‌పూర్ గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారికి జడ్పీ చైర్మన్ పుట్ట మధు పార్టీ కండువావేసి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో పెన్షన్ ఎంత ఇచ్చింది ప్రస్తుతం బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంత ఇస్తుందో ప్రజలు చర్చించుకోవాలన్నారు. ప్రజాప్రతినిధులను నిలదీసి ప్రశ్నించినపుడే మనం బాగుపడుతామని అలాంటప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వస్తుందన్నారు. కాంగ్రెస్ హయాంలో దళితులకు రూ.1లక్ష రుణం ఇవ్వాలంటే అనేక షరతులు పెట్టారని నేడుఏలాంటి షరతులు లేకుండా దళితబంధు పేరుతో రూ.10లక్షలు ఇస్తుందన్నారు. ప్రతి పక్షంలో ఉన్న ఎమ్మెల్యే ఏనాడు ప్రజాసమస్యలపైన పోరాటం చేయలేదని ఆయన అన్నారు. నీతికి నిజాయితి నిలువెత్తు సాక్షంగా గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన మేడ రాజయ్య నిలుస్తాడన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని గ్రామయువకులు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.



## సంస్కృతికి చిహ్నాలుగా నిలిచిపోయేవి మహానీయు విగ్రహాలు

మంథని - ప్రభాతవార్త

మహానీయుల విగ్రహాలు వారి చరిత్రకు సంస్కృతికి చిహ్నాలూ నిలుస్తాయని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. ఆదివారం సాయం త్రం మంథని బొక్కలవాగు వంతెనపైన మాజీ ఎమ్మెల్యే గడిపెల్లి రాములు విగ్రహాన్ని అదేవిధంగా అంబేద్కర్ చెరువు ఆధునీకరణతోపాటు చెరువు మధ్యలో గౌతమబుద్ధుడు, అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఆ సందర్భంగా ఏర్పాటుచేసిన సమాశంలో ఆయన మాట్లాడుతూ మహానీయుల విగ్రహాల స్ఫూర్తితో నేటి యువతరం ముందుకు సాగాలని విగ్రహాలు సంస్కృతికి చిహ్నంగా నిలుస్తాయని ఆయన అన్నారు. మంథనిలో ఏర్పాటు చేసుకుంటున్న మహానీయుల విగ్రహాలతో మన చరిత్ర మనం తెలుసుకుంటున్నామన్నారు. మహానీయులందరు బహుజనులేనని ఆయన అన్నారు. ఒకప్పుడు బ గ్రెకుంటగా పిలిచే ఈ అంబేద్కర్ చెరువును తమ తల్లి ఎత్తుట్ల లింగమ్మ ట్రస్టుద్వారా సుందరీకరణ చేయటంతో పాటు అందంగా చెరువు మధ్యలో విగ్రహాలను ఏర్పాటు చేసుకోవటం జరిగిందన్నారు. కాంగ్రెస్ పాలనలో ఈ చెరువులో డ్రైనేజీ నీరు నిండి దుర్వాసన వెదజల్లేదన్నారు. నేడు ఈ చెరువుకు బన్నె చెరువు నుండి నీటినీ తీసుకవచ్చి గోదావరి జలాలతో నింపనున్నామన్నారు. భవిష్యత్తులో అంబేద్కర్ చెరువు పర్యాటక ప్రాంతంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్ ఎంపిపి కొండ శంకర్, పార్టీ అధ్య క్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, సీనియర్ నాయకుడు తగరం శంకరలాల్ తదితరులు పాల్గొన్నారు.




## గణేష్ మండపాలను దర్శించుకున్న కందుల సంధ్యారాణి

గోదావరిఖని, ప్రభాతవార్త.

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రామగుండం, ఎన్టీపీసీ, గోదావరిఖనిలోని పలు ఏరియాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద స్వామివారిని కందుల సంధ్యారాణి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆ గణనాథుని ఆశీస్సులు రామగుండం ప్రాంత ప్రజలపై ఉండాలని ఆ దేవున్ని వేడుకున్నారు. రామగుండం ప్రాంతంలో గణేష్ ఉత్సవాలని ఘనంగా నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో ఆమె వెంట షంషేర్, గంగయ్య, అశోక్, గంగారాం, లక్ష్మణ్ చారి, నరేష్, ప్రణయ్, శివ, రాము, సంపత్, మనీష్, రవందర్, అనుదీప్, శ్రీకాంత్, యశ్వంత్, అవినాష్, మహేష్ తదితరులున్నారు.



మంథని వార్త



## గాంధీచౌక్ గణపతి మండపంలో ఘనంగా దీపోత్సవం

మంథని - ప్రభాతవార్త

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మంథని పట్టణంలోని గాంధీచౌక్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి మహిళా భక్తులతో ఘనంగా దీపోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దీపాలతో ప్రత్యేక అలంకరణ చేసి పూజలు చేశారు. అనంతరం భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమం లో గణేష్ ఉత్సవ సమితి సభ్యులు కౌన్సిలర్ వికె రవి, కజ్జం శంకర్, కొమురోజు మధుకర్, ఒల్లాల ఆశోక్, రేపాల ఉమాదేవి, వడ్లకొండ జ్యోతి, కొమురోజు రమ్య, గుడిమల్ల సునిత, ఒల్లాల జ్యోతి, కొముదోజు రమ, కజ్జం సంధ్య, పెండ్యాల అనిత, ఒల్లాల లత, తదితరులు పాల్గొన్నారు.



## కన్నాల గ్రామ కిసాన్‌సెల్ అధ్యక్షునిగా పెరటి పాపిరెడ్డి నియామాకం

మంథని రూరల్ - ప్రభాతవార్త



కాంగ్రెస్‌పార్టీ కిసాన్‌సెల్ మంథని మండలం కన్నాల గ్రామ అధ్యక్షునిగా పెరటి పాపిరెడ్డిని జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్‌రెడ్డి నియమిస్తు ఉత్వర్వులు జారీచేయగా ఆదివారం కన్నాల గ్రామంలో ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు పాపిరెడ్డికి నియామాక పత్రాన్ని అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సమస్యల పరిష్కారంలో కిసాన్‌సెల్ నాయకులు కృషిచేయాలన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ పథకాలపైన అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్య క్రమంలో భూపాలపల్ల డిసిసి అధ్యక్షుడు అయిత ప్రకాశ్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, కన్నాల గ్రామ సర్పంచ్ చిదురాల మంగ దామోదర్‌రెడ్డి, అధికార ప్రతినిధి తోకల మల్లేష్, మంథని కౌన్సిలర పెండ్రు రమ సురేష్‌రెడ్డి

## బిఆర్ఎస్ నాయకుడు పోషన్న మృతి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నల్ల పోచమల్లు ఆదివారం ఉదయం గుండె పోటుతో మృతి చెందాడు. ఆయన మృతితో ఆయన కుటుంబానికి, బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు వాటిల్లింది. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నల్ల పోషాలు మృతదేహాన్ని చూసి కన్నీటి పర్యంతమయ్యారు. పోషాలు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన ఆకస్మిక మృతి చెందడం పట్ల పూసాలలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు పోషాలు మృతదేహాన్ని సందర్శించారు.



# గ్రామాల అభివృద్ధే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం





- కేసీఆర్‌లేని తెలంగాణను ఊహించుకోలెం
- రాబోయే ఎన్నికలు కీలకం, తెలంగాణ భవిష్యత్తును నిర్ణయిస్తాయి
- రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధే తెలంగాణ ప్రభుత్వం ధ్యేయం అని, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల ఢిల్లీ పాలకులు వద్దని, కేసీఆర్ చేతిలోనే తెలంగాణ సుభిక్షంగా ఉంటుందని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ రూరల్ మండలంఓలని ముగ్దుంపూర్, చర్ల బుత్కుర్‌కు చెందిన యువకులు పెద్ద ఎత్తున మంత్రి గంగుల కమలాకర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరగా మంత్రి గంగుల కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిచంఆరు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆనాడు సమైక్య పాలనలో పక్కనే గోదావరి పారినా, మన పొలాల్లోకి చుక్కా నీరు రాని పరిస్థితి ఉండేదని, గ్రామాల్లో రైతులు వ్యవసాయం చేయాలంటే అకాశం వైపు చూడాల్సిన పరిస్థితులు ఉండేవనీ గుర్తు చేశారు. సాగు పెట్టుబడి కోసం షావుకారి వద్ద అప్పులు చేసే దుస్థితి అని, వర్షం పడితే పంట పండేది లేకపోతే ఎండేదని, పంట దిగుబడి రాక, అప్పులు చెల్లించలేక, అప్పుకు అప్పై, వడ్డికి మిత్తై చివరకు వ్యవసాయం భూములను అమ్ముకున్న పరిస్తితి ఉండేదని అన్నారు. సమైక్య పాలకులు ఇక్కడి నీరు, బొగ్గు, కరెంటు, సంపదను దోచుకున్నారని, ఆంధ్ర ప్రాంతంలో తుఫాను వస్తే ఇక్కడి సంపదను తీసుకెళ్లి అక్కడి రైతులకు ఇచ్చిన సమైక్య పాలకులు ఇక్కడ వర్షాలు లేక పంట నష్టపోయిన అన్నదాతలకు రూ.1000 కూడా ఇవ్వలేదని అన్నారు. సాగునీటి కోసం గ్రామాల మధ్య నీటి యుద్ధాలు జరిగిన రోజులు గుర్తున్నాయని అన్నారు. మన నిధులు, మన బొగ్గు, మన కరెంటు మనకు కావాలంటూ సీఎం కేసీఆర్ పోరాడి తెలంగాణను సాధించారని అన్నారు. కర్షకుడే సీఎంగా గద్దెను ఎక్కారని, సాగునిటీ సమస్యను పరిష్కరించేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి కాళేశ్వరం జలాలతో మండుటెండల్లో చెరువులు మత్తడి దూకిస్తున్నామని అన్నారు. ఇది ఎన్నికల సంవత్సరం అని మళ్లీ ఒక అవకాశం ఇవ్వండి అంటూ కాంగ్రెస్, బీజేపీలు మళ్ళీ వస్తున్నాయని, కాంగ్రెస్ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో స్కామ్‌లు తప్ప, తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కనిపించవు అని అన్నారు. బీజేపీ, కాంగ్రెఎస్ పార్టీల రిమోట్ ఢిల్లీ నాయకుల వద్ద ఉంటే కేసీఆర్‌కు మాత్రం తెలంగాణ ప్రజలే రిమోట్ అని అన్నారు. కేసీఆర్‌లేని తెలంగాణను ఊహించుకుంటే మళ్ళీ ఎమర్జెన్సీ రోజులు గుర్తుకొస్తాయని, మనం పడిన కష్టం భవిష్యత్ తరాలు పడొద్దంటే అభివృద్ధి కొనసాగాలని, కేసీఆర్ చేతులను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ చేరికల్లో మగ్దుంపూర్ నుండి వార్డు సభ్యులు వెంకటేష్, హిందూ వాహిని మండల అధ్యక్షులు మైలారం రామ్, హిందూ వాహిని గ్రామ అధ్యక్షుడు కారేపు సాయికుమార్, బాలు, అన్వేష్, శ్రీనివాస్, సతీష్ తదితరులు ఈ సందర్భంగా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, రూరల్ అధ్యక్షులు పెండ్యాల శ్యామ్ సుందర్‌రెడ్డి, కార్పొరేటర్‌లు బోనాల శ్రీకాంత్, బండారి వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేస్తాం

- 6గ్యారెంటీ పథకాలతో మహిళలకు అండగా నిలుస్తాం - ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు





**మంథని - ప్రభాతవార్త:** మంథని నియోజకవర్గంలో ఇండ్లులేని నిరుపేదలందరికి ఇందిరమ్మ పథకం కింద ఇండ్లు మంజూరు చేస్తామని స్థలం లేని వారికి స్థలం మంజూరు చేస్తామని అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ పథకాలతో మహిళలకు అన్నివిధాలుగా వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. ఆదివారం మంథని పట్టణంలోని నాయిబ్రాహ్మణ వీధిలో రూ.3లక్షలతో నిర్మించే కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ప్రజలు అన్నివిధాలుగా నష్టపోయారని తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కా ంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు పేద ప్రజల గురించి ఆలోచిస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాదిస్తుందని ప్రభుత్వం వచ్చిన వెంటనే 6 గ్యారెంటీ పథకాలను అమలు చేయట జరుగుతుందన్నారు. వీటిలో మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళలకు రూ. 2,500అందించటం జరుగుతుందన్నారు. అదేవిదంగా మహిళలకు గ్యాస్ సిలెండర్ రూ. 500లకే అందించటం జరుగుతుందని ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేసేవిధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. ఇలాంంటి 6గ్యారెంటీ పథకాలను ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లో అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టో కమిటికి తాను చైర్మన్‌గా ఉండటం మంథని ప్రాంత ప్రజలు తనకిచ్చిన అవకాశమన్నారు. మంథని ప్రాంత అభివృద్ధి కోసం తాను నిరంతరం కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షుడు అయిలి ప్రసాద్, కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు పెంద్రు రమ సురేష్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు, కాంగ్రెస్ నాయకులు జమీల్ అహ్మద్, కిషన్, మంథని సురేష్, పోలు శివ, తోకల మల్లేష్, నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకే దళితుల మద్దతు

- ఎమ్మెల్యే రసమయి గెలుపే లక్ష్యం - మండల బిఆర్ఎస్ పార్టీ ఎస్సీసెల్ నేతలు

**మానకొండూర్, ప్రభాతవార్త :** రాబోయేరోజుల్లో బిఆర్ఎస్ పార్టీకి దళితుల పూర్తిమద్దతు తెలుపుతూ మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను వరుసగా మూడవసారి గెలిపించడమే లక్ష్యంగా కృషి చేస్తామని బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పార్నంది కిషన్, మండల ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల అభిలాష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మానకొండూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ నేతలు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను విమర్శించడం సరైంది కాదని మరోసారి విమర్శిస్తే ఊరుకునేది లేదని ఖబార్దార్ అంటూ ఘటుగా హెచ్చరించారు. మానకొండూర్ నియోజకవర్గంలోని పల్లెలు పచ్చదనంతో కలకలాడుతున్నాయంటే ఎమ్మెల్యే రసమయి కృషి ఫలితమే అన్నారు. గడపగడప పేరుతో కాంగ్రెస్ నేతలు పలెల్లల్లో తిరుగుతూ ప్రజలకు చెప్పే మాయమాటలను హామీలను ప్రజలు నమ్మరని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో చేయని అభివృద్ధిని పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రతిపల్లెలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు పథకాన్ని అమలు చేశారని దళిత బంధు పథకం ఇంటికి ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. దళితుల అభివృద్ధి కోసం పాటుపడే ప్రభుత్వానికే దళితులు అందరం రాబోయే రోజుల్లో టీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతామని తెలిపారు. మండల ఎస్సీ సెల్ నాయకులు శ్యాంసోన్, శ్రీనివాస్, ఆంజనేయులు, వెంకటస్వామి, పాల్గొన్నారు.



## నృసింహాలయాన్ని దర్శించుకున్న సినీ నిర్మాత దిల్ రాజు



**ధర్మపురి,ప్రభాతవార్త :** ధర్మపురి శ్రీ లక్ష్మినరసింహ స్వామి ఆలయాన్ని ప్రముఖ సిని నిర్మాత దిల్ రాజు ఆదివారం సతీసమేతంగా దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అర్చకులు,అధికారులు దిల్ రాజు దంపతులకు స్వాగతం పలికారు.అనంతరం దేవాలయంలోని అన్ని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న స్వామివారి శేష వస్త్రంతో పాటు చిత్రపటాన్ని వారికి అందించారు. వేద పండితులు వేదమంత్రోత్స వాలతో ఆశీర్వచనం అందించారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి నర్సింగరావు,దేవస్థానం సూపరింటెండెంట్ దేవళ్ల కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలవాల శ్రీనివాస్, దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత భవిష్యత్తును తీర్చిదిద్దే వేదిక అవ్వాలి

- ఇంగ్లీష్ నేర్చుకోవడం ద్వారా ఉపాధి అవకాశాలు
- లిబర్టీ స్టడీ సర్కిల్‌ను ప్రారంభించిన ఆర్టీసి చైర్మన్
- బాజిరెడ్డి గోవర్ధన్,అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఇంగ్లీష్ నేర్చుకోవడం ద్వారా ఉపాధి అవకాశాలు పెంపొందుతారని లిబర్టీ స్టడీ సర్కిల్‌ను ప్రారంభించిన ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్,అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల అన్నారు.నిజామాబాద్‌లో లిబర్టీ స్టడీ సర్కిల్ పేరుతో ఇంగ్లీష్ ఇన్స్టిట్యూట్,నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షల నిమిత్తం కోచింగ్ సెంటర్ ప్రారంభించడం అభినందనీయం అని రూరల్ ఎమ్మెల్యే,ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు.ఆదివారం ఖలీల్ వాడిలో గౌతమి కళాశాల దగ్గరలో డైరెక్టర్ జి.సృజన మేనేజర్ జి.వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించే లిబర్టీ స్టడీ సర్కిల్‌ను ముఖ్య అతిథిగా ఆర్టీసి చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్,అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల,నగర మేయర్ నీతూ కిరణ్,ఐడిసిఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్,దర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్,నుడ చైర్మన్ సంజీవ్‌రెడ్డి పాల్గొన్నారు.ముందుగా లిబర్టీ ఇన్స్టిట్యూట్‌ను ఆర్టీసీ చైర్మన్,అర్బన్ ఎమ్మెల్యే రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు.బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతకు ఓ దారి చూపే,మార్గం చూపే వేదిక లిబర్టీ స్టడీ సర్కిల్ కలవాలని అన్నారు.ఇంగ్లీష్‌తో పాటు ఇతర పోటీ పరీక్షలకు కూడా ఇక్కడ కోచింగ్ చేయడంతో నగర ప్రజలకు,నిరుద్యోగులకు అందుబాటులో ఈ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ జి.సృజన,మేనేజర్ జి.వెంకన్న నెలకొల్పడం అభినందనీయం అన్నారు.అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల మాట్లాడుతూ కోచింగ్ సెంటర్ అంటేనే హైదరాబాద్‌కు దీటుగా నిజామాబాద్ నగరంలో కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేయడం జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతకు విద్య నభ్యసిస్తున్న విద్యార్థులకు ఎంతో దోహదపడుతుందని అన్నారు.తెలుగు మీడియం విద్యార్థులు కూడా ఇంగ్లీష్‌ను సులభంగా నేర్చుకునేందుకు ఈ ఇన్స్టిట్యూట్‌లో చేరవచ్చని,ఇంగ్లీష్ నేర్చుకోవడం వల్ల విద్య ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవచ్చు అని అన్నారు.బాజిరెడ్డి జగన్మోహన్ మాట్లాడుతూ యువత సమయాన్ని వృదా చేయకుండా ఇలాంటి ఇనిస్టిట్యూట్లో చేరడం ద్వారా వారి భవిష్యత్తు బంగారుమయం అవుతుందని సూచించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఆర్‌ఓ లక్ష్మయ్య,ఎం.బాజన్న,టీచర్‌లు అర్చన,రచన,జూనియర్ లెక్చరల్ ,రిటైర్డ్ ఎంప్లాయిస్ ప్రెసిడెంట్ రవీందర్,రిటైర్డ్ ఎంఆర్‌ఓ ప్రభాకర్ పాల్గొన్నారు.

